APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 83 | ఆగస్టు 13 గురువారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## విశాఖలో నీటి కొరతపై ముందస్తు చర్యలు

విశాఖపట్నం : జీవీఎంసీ పరిధిలోని ప్రజలకు తాగునీరు సరఫరా చేసే టౌన్ సర్వీస్ రిజర్వాయర్‌ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం సందర్శించారు. నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. ముడసర్లోవ రిజర్వాయర్‌తోపాటు ఇతర రిజర్వాయర్లలో నీటి శాతం తగ్గిందన్నారు. ఈ క్రమంలో ఏలేరు కాలువ ద్వారా నగరానికి నీటి సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. ఆరిలోవ, కేఆర్‌ఎం కాలనీ, పోతిన మల్లయ్యపాలెం సహా ఆరు ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా ఉందని కమిషనర్ అన్నారు. గత రెండు రోజులుగా ఆయా ప్రాంతాలకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నీటి సరఫరా సమయాన్ని అరగంట నుంచి 45 నిమిషాలకు పెంచినట్లు చెప్పారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాలకు ఉచిత నీటి ట్యాంకర్లను కూడా సరఫరా చేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు.

## కేంద్ర జలశక్తి శాఖ కొత్త కార్యదర్శిగా అర్చనావర్మ నియామకం

కేంద్ర జలశక్తి శాఖలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. ఇప్పటివరకూ జలశక్తి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన వీఎల్ కాంతారావుపై ఆకస్మికంగా బదిలీ వేటు పడింది. ఆయన్ను అధికార భాషా శాఖ ఓఎస్డీగా బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అదే సమయంలో కేంద్ర వాటర్ మిషన్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న అర్చనా వర్మను కేంద్ర జలశక్తి శాఖ కొత్త కార్యదర్శిగా నియమించారు. దీంతో జలశక్తి శాఖలో పరిపాలనా స్థాయిలో కీలక మార్పు చోటుచేసుకున్నట్లైంది. నదీ జలాల వివాదాల పరిష్కారంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేకపోయారనే ఆరోపణలు కాంతారావుపై వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్––తెలంగాణ మధ్య కొనసాగుతున్న ఉమ్మడి జల వివాదాల విషయంలో ట్రిబ్యునల్ ఆదేశాల అమలుపై ఆయనపై విమర్శలు వచ్చినట్లు సమాచారం. ఈ అంశాలతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు అందిన పలు ఫిర్యాదుల నేపథ్యంలోనే కాంతారావును బదిలీ చేసినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టనున్న అర్చనా వర్మకు నదీ జలాల వివాదాలు, రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశాలు, కేంద్ర జల ప్రాజెక్టుల సమన్వయం వంటి కీలక బాధ్యతలు ఎదురుకానున్నాయి.

# ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక...ఛాన్స్ కోసం ఇండియా కూటమి ?

దేశంలో రాజకీయం మెల్లగా మారుతోంది. అది తాజాగా వివిధ రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికల ఫలితాల ద్వారా తేటతెల్లం అయింది. బీహార్ లో బీజేపీ కంచుకోట అసెంబ్లీ సీటు బకింపూర్ లో కాషాయం పార్టీ ఓటమి పాలు అయింది. గుజరాత్ లో గెలిచినా మెజారిటీ తగ్గింది. మధ్య ప్రదేశ్ లో బీజేపీ ఉప ఎన్నికల్లో ఓడింది. ఇక్కడ మధ్యప్రదేశ్‌లోని దతియా అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఘన్‌శ్యామ్ సింగ్ చేతిలో బీజేపీ అభ్యర్థి అశుతోష్ తివారీ ఓడిపోయారు. ఇలా చూస్తే కనుక బీజేపీ నాయకత్వంలో ఎన్డీయే పట్ల మెల్లగా మోజు సడలిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు. అయితే అదే సమయంలో ఇండియా కూటమి పుంజుకోవడానికి తగిన వాతావరణం ఉండాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు. కూటమి ఒక్కటిగా ఉంటేనే : ఇండియా కూటమిలో అనేక పార్టీలు ఉన్నాయి. అయితే అందులో చాలా పార్టీల నేతలకు ప్రధాని పీఠం మీద ఆశలు ఉన్నాయని అంటున్నారు. అయితే ఆప్ అధినేత కేజ్రీవాల్ ఓటమి చెందడం, పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ పదవి కోల్పోవడంతో భారీ పోటీ అయితే తగ్గిందని అంటున్నారు. అయినా సరే ఇప్పటికీ ప్రధాని అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం ఇండియా కూటమిలో రావడం లేదని అంటున్నారు. కాంగ్రెస్ పెద్ద పార్టీగా పెద్దన్నగా ఉన్నా కూడా రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థిత్వం మీద అయితే భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని అంటున్నారు. రాహుల్ గాంధీ ఏకపక్ష విధానాలు అనుసరిస్తారు అని కూటమి పార్టీలలో కొంత చర్చ ఉంది అని అంటున్నారు. ఇక ఇటీవల జరిగిన తమిళనాడు కేరళ అసెంబ్లీ ఎన్నికలలో మిత్ర పక్షాలు అయిన డీఎంకే సీపీఎంలను రాహుల్ గాంధీ తన రాజకీయంతో దూరం చేసుకున్నారని అంటున్నారు. కేరళలో గెలుపు కోసం మాజీ సీఎం పినరయి విజయన్ మీద రాహుల్ నేరుగా చేసిన విమర్శలతో వామపక్షాలు నొచ్చుకున్నాయి. అలాగే తమిళనాడులో దశాబ్దాల డీఎంకే స్నేహాన్ని పక్కన పెట్టి విజయ్ పార్టీని తలకెత్తుకోవడం పట్ల ద్రవిడ పార్టీ మండుతోంది. రాజకీయ వ్యూహాలు అమలు చేసినపుడు మిత్రులు నొచ్చుకోకుండా చేయాలని రాహుల్ గాంధీ దూకుడుతో చేస్తున్న రాజకీయం వల్లనే ఆయన పట్ల మిత్రులు గుర్రుగా ఉన్నారని అంటున్నారు. దాంతో పాటుగా యూపీలో ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా ఇండియా కూటమిలో ఇపుడు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఆయన నిర్ణయం కూడా కీలకం కానుంది అని అంటున్నారు. ప్రియాంకను ముందు పెట్టి : అదే సమయంలో ప్రియాంకా గాంధీ పట్ల ఇండియా కూటమితో పాటు కాంగ్రెస్ లోనూ సానుకూలత వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. పార్లమెంట్ లో ఆమె చేసే ప్రసంగాలు కూడా అర్థవంతంగా ఉంటున్నాయని ప్రత్యర్థులతో ఆమె వ్యవహరించే తీరు ఎంతో వివేచనతో ఉంటుందని అంటున్నారు. దాంతో పాటు సెంటిమెంట్ అస్త్రంగా ఆమెను ముందు పెడితే ఇందిరా గాంధీ మనవరాలుగా మహిళా నేతగా ఆమె దూసుకుని పోతారని అంటున్నారు. మోడీ వర్సెస్ రాహుల్ కంటే మోడీ వర్సెస్ ప్రియాంకా గాంధీ అంటే ఇండియా కూటమి సూపర్ హిట్ అయ్యే అవకాశాలు హెచ్చుగా ఉన్నాయని అంటున్నారు. అంతే కాకుండా ఆమె అభ్యర్థిత్వం పట్ల ఇండియా కూటమిలో సర్వామోదం లభిస్తుందని డీఎంకే లాంటి పార్టీలు కానీ ఎస్పీ అధినేత అఖిలేష్ లాంటి వారు కానీ ఓకే అంటారని చెబుతున్నారు. ఈసారి ఎన్నికలు కాంగ్రెస్ కి చావో రేవో అన్నట్లుగానే ఉంటాయని అంటున్నారు. వరసగా మూడు సార్లు ఓడిన కాంగ్రెస్ ఈసారి ఓడితే ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుందని



చెబుతున్నారు. అందువల్ల అలాంటి పరిస్థితి రానీయకుండా ఏమైనా చేసి గెలుపే పరమావధిగా ముందుకు సాగాలని కాంగ్రెస్ చూస్తోంది. దాంతో ప్రియాంక అభ్యర్థిత్వం ప్రధాని పదవికి కచ్చితంగా ముందుకు తెస్తారని అంటున్నారు. అదే జరిగితే మాత్రం ఎన్డీయేకు గట్టి పోటీ తప్పదని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## పింగళి వెంకయ్యకు భారతరత్న...ఎందుకు ఆలస్యం ?



ఏపీలో కృష్ణా జిల్లాలో పుట్టిన దేశ భక్తుడు స్వాతంత్ర్య సమర యోధుడు పింగళి వెంకయ్య. గాంధీ శిష్యుడిగా అనుచరుడిగా ఉన్న ఆయన స్వాతంత్ర్య పోరాటంతో ఎంతో కృషి చేశారు. ఆయన దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే ఎన్నో కలలు కంటూ సర్వ సత్తాక భారత దేశానికి ఎలాంటి జాతీయ జెండా అవసరం అన్నది గుర్తించి మరీ తయారు చేశారు. అలా పింగళి వెంకయ్య తయారు చేసిన జెండాను కాంగ్రెస్ ఆనాడు ఆమోదించింది. ఆ తరువాత దానిలో కొంత మార్పు చేర్పులు చేసి స్వాతంత్ర్యం వచ్చక దేశానికి జాతీయ జెండాగా అధికారికంగా నిర్ణయించింది. మరి జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు దక్కింది ఏమిటి అంటే ఆవేదన కలుగుతుంది. గత కొంతకాలంగా అయితే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఇక గత ఐదారేళ్లుగా కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా అంటూ ఒక నినాదాన్ని జనం ముందు ఉంచి జాతీయ వాదాన్ని దేశ భక్తిని పెంచుతూ అనేక కార్యక్రమాలు చేస్తోంది. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై అయిదేళ్ళు నిండిన సందర్భంగా వజ్రోత్సవాలలో ప్రతీ ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని కేంద్రం పిలుపు ఇస్తే అంతా పాటించారు. ఆ తరువాత ప్రతీ ఏటా అలాగే చేస్తున్నారు. ఇపుడు ఎనభయ్యేళ్ల స్వాతంత్ర్యం వేళ మరోసారి మోడీ పిలుపు ఇచ్చారు. హర్ ఘర్ తిరంగా అంటూ ఆయన సోషల్ మీడియాతో పాటు అనేక మాధ్యమాల ద్వారా జనాలకు పిలుపు ఇస్తున్నారు. అయితే హర్ ఘర్ తిరంగా అంటూ మోడీ ఇస్తున్న నినాదం మంచిదే అని తెలంగాణాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు చెబుతూనే మరి ఆ జెండాను రూపొందించిన రూపకర్త పింగళి వెంకయ్యను గుర్తించరా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మన దేస జాతీయ పతాకాన్ని రూపొందించిన మహనీయుడు పింగళి వెంకయ్యని గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని వీహెచ్ అన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వడం ద్వారానే నిజమైన గౌరవం లభిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. మరి హర్ ఘర్ తిరంగా అంటూ నినదిస్తున్న మోడీ పింగళి వెంకయ్య చేసిన సేవలను ఎందుకు విస్మరిస్తున్నారని వీహెచ్ గట్టిగానే ప్రశ్నించారు. ఈ దేశానికి మువ్వన్నెల జెండాను అందించిన పింగళి వెంకయ్య అసలైన యోధుడు అని వీహెచ్ కీర్తించారు. ఆయన రూపొందించిన జెండా కోట్లాది మంది భారతీయుల మనసులో ఉందని అన్నారు. అటువంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడికి భారత ప్రభుత్వం ఇవ్వగల ఏకైక సముచితమైన నివాళి భారతరత్న మాత్రమేనంటూ ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి తాజాగా రాసిన ఒక బహిరంగ లేఖలో పేర్కొన్నారు. జాతీయ జెండా రెపరెపల వెనక పింగళి వెంకయ్యను ఎందుకు గుర్తించలేకపోతున్నామని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. పింగళి అచ్చమైన తెలుగు బిడ్డ అని అన్నారు. అటువంటి వారి పట్ల ఉదాశీనత నిర్లక్ష్యం పనికిరాదని వీహెచ్ పేర్కొన్నారు. ఇక తాను గతంలోనే తాను హైదరాబాద్‌లో పింగళి వెంకయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆ లేఖలో వీహెచ్ ప్రధానికి గుర్తుచేశారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి మంచి నిర్ణయం తీసుకుంటే అంతా హర్షిస్తారు అని ఆయన అన్నారు. వీహెచ్ డిమాండ్ సముచితమైనది. కేంద్రం ఈ విషయంలో కనుక సానుకూలంగా స్పందిస్తే పింగళి వెంకయ్యకు భారత రత్న దక్కుతుంది. అది ఆయనకు కాదు మువ్వన్నెల జెండాకు భారతీయుల స్వాతంత్ర్య నిబద్ధతకు కూడా గౌరవం అని అంటున్నారు.

# ఎర్రకోటపై నవభారత స్వప్నం..
# గుండెచప్పుడుగా మారిన 'జెన్ జీ' ఉత్సాహం



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ.. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట మరొక చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం ఒక నియమబద్ధమైన జాతీయ పండుగ మాత్రమే కాదు.. కోట్ల మంది భారతీయుల ఆశలు, ఆకాంక్షలు, అమరవీరుల త్యాగాలను తలచుకునే అత్యంత పవిత్రమైన సమయం. ఈసారి ఎర్రకోట ప్రాంగణం ఒక సరికొత్త వెలుగుతో ఉద్వేగభరితమైన ఉత్సాహంతో నిండబోతోంది. దేశ భవిష్యత్తును నిర్మించే యువతరం.. మన 'జెన్ జీ' ఈ వేడుకల్లో అగ్రతాంబూలం అందుకోబోతుండటం ప్రతి భారతీయుడి గుండెల్లో ఎంతో గర్వాన్ని, భావోద్వేగాన్ని నింపుతోంది. ఆ నాలుగు ధనిక దేశాలను దాటేసింది! ప్రధాని సరసన నవతరం మేధావులు.. భవిష్యత్తుకు ముందడుగు.. దేశ నిర్మాణం అంటే కేవలం భవనాలు, రోడ్లు నిర్మించడం కాదు.. యువత ఆలోచనలకు ఆశయం తోడు చేసి, వారికి ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వడం. ఈ మౌలిక సూత్రాన్ని నిరూపిస్తూ ఈసారి 19 మంది యువ మేధావులకు ఎర్రకోట ప్రధాన వేదికపై ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అతి సమీపంలో ప్రత్యేక స్థానాలను కేటాయించారు. ఒకప్పుడు కేవలం ప్రేక్షకులుగా మిగిలిపోయిన యువతను.. ఈ రోజు రాజ్యాంగ పీఠం చెంత ఆసీనులను చేయడం అంటే వారి మేధస్సుకు, కష్టానికి దేశం ఇస్తున్న అరుదైన గౌరవం. "మేమున్నాం.. ఈ దేశ భవిష్యత్తును సరికొత్తగా మలుస్తాం" అని చాటిచెబుతున్న ప్రతి యువకుడి ఆశయాలకు ఇది ఒక తీపి గురుతు. నేలను నమ్ముకున్న రైతన్నకు సలాం.. జ్ఞాన్ పథ్‌లో 'వందేమాతరం' నాదం ఈ వేడుకల్లో మరొక అద్భుతమైన మనసును తాకే ఘట్టం.. దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు ప్రత్యేక ఆహ్వానం అందడం. చెమటోడ్చి దేశ కడుపు నింపే రైతును గౌరవించినప్పుడే స్వాతంత్ర్యానికి పరిపూర్ణమైన అర్థం వస్తుంది. యువతతో పాటు రైతన్నల సమక్షం ఈ వేడుకలకు ఒక ఆత్మీయమైన, పవిత్రమైన స్పర్శను అందించనుంది. మరోవైపు ఎర్రకోటకు ప్రధాన మార్గమైన జ్ఞాన్ పథ్ వద్ద సుమారు 2,500 మంది ఎన్సీసీ క్యాడెట్లు, మైన్ కార్ప్స్ వాలంటీర్లు కలిసి 'వందేమాతరం' రూపాన్ని ప్రతిబింబించేలా నిర్వహించనున్న ప్రదర్శన ప్రతి ఒక్కరి రక్తాన్ని ఉడికించేలా సిద్ధమవుతోంది. నలుమూలల నుండి వచ్చిన యువతీ యువకులు ఒకే శ్వాసగా మారి 'వందేమాతరం' అని నినదిస్తుంటే ఆ భక్తి శబ్దం ఎర్రకోట గోడలను తాకి భరతమాత మురిసిపోయేలా చేస్తుదనడంలో సందేహం లేదు. ాశ్రీంశీ =ఘుం - తెలుగు వాళ్లే టార్గెట్.. మన అమ్మాయిలే అస్త్రాలు.. ఢిల్లీ కేంద్రంగా పెట్రేగిపోయిన సైబర్ ముఠా ప్రజాస్వామ్యపు ఉన్నతి.. గౌరవం–బాధ్యత ప్రజాస్వామ్యానికి నిజమైన అందం.. అన్ని వర్గాలనూ, విభిన్న భావాలనూ కలుపుకొని ముందుకు సాగడంలోనే ఉంది. గతంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి సీటు కేటాయింపుపై వచ్చిన విమర్శలను స్వీకరించి, ఈసారి ప్రోటోకాల్ ప్రకారం కేంద్ర మంత్రుల తర్వాతి వరుసలోనే ఆయనకు స్థానం కేటాయిస్తుండటం శ్రేయస్కరం. పాలక, ప్రతిపక్షాలు వేదికపై ఒకే చోట నిలబడి దేశ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకోవడం ప్రజాస్వామ్య పరిణతికి.. దేశ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. యువతరం కేవలం రేపటి పౌరులు కాదు.. ఈనాటి దేశ పురోగతికి శిల్పులు. వారి ఆవేశం–ఆలోచనలు, రైతన్నల శ్రమ, ప్రజాస్వామ్యపు విలువలు ఒక్కటైతే స్వతంత్ర భారతం ప్రపంచానికే దిక్సూచిగా మారుతుంది. విశ్వగురువు దిశగా మన ప్రయాణం ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవం మనందరికీ ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది. జెన్ జీ తెగింపు, రైతన్నల ఆత్మాభిమానం, రాజ్యాంగ పరిరక్షణ.. అన్నీ కలగలిసి భరతభూమిని మరింత ఉన్నత శిఖరాలకు నడిపించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని కళ్లారా చూసి..మన దేశభక్తిని మరోసారి చాటుకుందాం..

## లా అండ్ ఆర్డర్ మీద బాబు వెరీ సీరియస్




ఏపీలో లా అండ్ ఆర్డర్ మీద ముఖ్యమంత్రి చంద్రబాబు వెరీ సీరియస్ గా ఉన్నారని అంటున్నారు. దాంతో ఆయన ఏకంగా గ్రౌండ్ లెవెల్ నుంచి టాప్ లెవెల్ వరకూ వందలాది మంది అధికారులతో ఒక హైలెవెల్ మీటింగ్ ని నిర్వహిస్తున్నారు. ఈ మీటింగ్ లో బాబు శాంతిభద్రతలపై ఉన్నతస్థాయి సమీక్ష చేపడతారు అని అంటున్నరు. ఇక ఈ మీటింగ్ కి స్టేట్ లో టాప్ వన్ లో ఉండే డీజీపీ నుంచి క్షేత్ర స్థాయిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు ఏకంగా వందలాది మంది వరకూ అధికారులు హాజరు అవుతారని అంటున్నారు. ఈ సమావేశాన్ని బాబు తన వద్ద ఉన్న క్షేత్రస్థాయి నివేదికలను అధికారుల ముందు ఉంచి మరీ సమీక్ష చేయబోతున్నారు అని తెలుస్తోంది. : ఇదిలా ఉంటే ఈ మీటింగ్ ని చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో నిర్వహిస్తున్న అతి ముఖ్యమైన సమీక్షా సమావేశంగా చూస్తున్నారు. క్షేత్ర స్థాయి నుంచి తనకు అందిన నివేదికలను దగ్గర ఉంచుకుని మరీ బాబు ఈ మీటింగ్ ని అడ్రస్ చేయబోతున్నారు. ఏపీలో శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఈ మీటింగ్ సాగనుంది అని అంటున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగే ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఎన్నడూ లేని విధంగా పోలీస్ వ్యవస్థలోని అన్ని శ్రేణుల అధికారులను భాగస్వామ్యులను చేస్తున్నారు. డీజీపీ మొదలుకొని క్షేత్రస్థాయిలో పనిచేసే స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు మొత్తంగా 1,300 మంది అధికారులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు అంటే బాబు వెరీ సీరియస్ గా ఉన్నారని అంటున్నారు. ఇక ఏపీలో ప్రస్తుతం ఉన్న శాంతి భద్రతల పరిస్థితి. అలాగే మహిళలు, చిన్నారులపై నేరాల కట్టడి, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా సైకోలు, బ్లేడ్, గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వంటి అంశాలపై ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నారు. అంతే కాకుండా ఏపీలోని దాదాపుగా అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరుపై ముఖ్యమంత్రి లోతైన విశ్లేషణ చేయనున్నారని అంటున్నారు. అలాగే ఏపీలో వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు అక్కడ శాంతిభద్రతల నిర్వహణ వంటి అంశాలపై తన వద్ద ఉన్న నివేదికలను రిఈ సమావేశంలో నేరుగా అధికారుల ముందే ముఖ్యమంత్రి బయట పెట్టనున్నారని భోగట్టా. అంతే కాదు రాష్ట్రంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై ఉక్కుపాదం మోపాలని, మహిళలు, బలహీన వర్గాల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు పోలీసు అధికారులకు ఈ సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారని అంటున్నారు. ఇక అత్యంత కీలకమైన ఈ సమీక్షా సమావేశానికి పోలీస్ ఉన్నతాధికారులు సచివాలయంలో ప్రత్యక్షంగా హాజరు కానుండగా జిల్లాల్లోని మిగిలిన అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనబోతున్నారు.

## ఉప్పాడ తీర రక్షణకు ఐఐటీ–మద్రాస్‌తో ఎం.ఓ.యు



**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో ఒప్పందం**
**రక్షణ గోడ డిజైన్, డీపీఆర్, పర్యవేక్షణ బాధ్యతలు చూడనున్న ఐఐటీ మద్రాస్**
**నవంబర్ నుంచి పనులకు శ్రీకారం**
**రూ.323 కోట్లతో తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణం**

సముద్ర కోతతో తీవ్రంగా దెబ్బ తింటున్న ఉప్పాడ తీర ప్రాంత పరిరక్షణకు కీలక ముందడుగు పండింది. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఈ తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణానికి అవసరమైన డిజైన్, సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్), సాంకేతిక పర్యవేక్షణ బాధ్యతలను ఐఐటీ – మద్రాస్‌కు అప్పగిస్తూ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రూ. 323 కోట్లతో ఈ తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణం కానుంది. కేంద్ర ప్రభుత్వ విపత్తు నిర్వహణ నిధి (ఎన్.డి.ఎమ్.ఎఫ్) ఆమోదంతో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్.డి.ఎమ్.ఏ.) నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో అమలు చేసే ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా ఏపీ మారిటైమ్ బోర్డు బాధ్యతలు నిర్వహించనుంది. ఐఐటీ మద్రాస్ నిపుణుల సాంకేతిక సూచనలు, శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా ఉప్పాడ తీర ప్రాంతానికి అనువైన రక్షణ చర్యలను రూపొందించనున్నారు. తీర కోత తీవ్రత, సముద్ర ప్రవాహాలు, అలల ప్రభావం తదితర అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసి, వాటికి అనుగుణంగా తీర రక్షణ నిర్మాణాల డిజైన్‌ను సిద్ధం చేయనున్నారు. ఐఐటీ మద్రాస్‌తో అధికారిక ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ పూర్తికావడంతో, రానున్న నవంబర్ నుంచి ప్రాజెక్టు పనులను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకార గ్రామాల రక్షణకు ఈ ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ శ్రీ శరవణన్, పాడా డైరెక్టర్ డా. ఎన్.వి. శివరామ ప్రసాద్, ఐఐటీ మద్రాస్ ఓషన్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ శ్రీ ఎస్.ఎ.సన్నాసిరాజ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ఖతీబ్ కౌసర్ బానో, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ జి.వి.రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కుమార్తె పొలిటికల్ ఎంట్రీకి రెడీ ?

వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ వారసత్వం వచ్చే ఎన్నికల్లో ఏపీలో రంగంలో ఉంటుందా అన్న చర్చ ఇపుడు సాగుతోంది. ప్రత్యేకించి కడప జిల్లాలో ఈ చర్చ ఎక్కువగా సాగుతోంది. వైఎస్సార్ కుటుంబానికి కడప జిల్లా కంచుకోట. అలాంటి జిల్లా 2024 ఎన్నికల్లో వైసీపీకి చేదు అనుభవాన్ని మిగిల్చింది. దానికి అనేక కారణాలు ఉన్నా ముఖ్యంగా చెప్పాలీ అంటే వైఎస్సార్ ఫ్యామిలీ రిలేషన్ జనంతో క్లోజ్ గా ఉండే పరిస్థితి లేకపోవడం వల్లనే ఇలా జరిగింది అని అంటున్నారు. వైఎస్సార్ ఫ్యామిలీ చేతిలో కడప లోక్ సభ ఉండడంతో పాటు ఆ పరిధిలోకి వచ్చే అన్ని అసెంబ్లీ సీట్లు కూడా ఏకమొత్తంగా గెలుచుకుని సత్తా చాటుతూ వచ్చింది. అలాంటిది గత ఎన్నికల్లో ఓటమి తరువాత వైసీపీకే కాదు వైఎస్సార్ ఫ్యామిలీకే బిగ్ షాక్ గా ఈ పరిణామం మారిందని అంటున్నారు. ఇప్పటిదాకా వైఎస్సార్ ఆయన సోదరుడు వివేకా అలాగే జగన్ కడప జిల్లా రాజకీయాల్లో కీలకంగా ఉన్నారు. ఇక జగన్ అయితే రాష్ట్రంలో పార్టీ అధినేతగా ఉన్నారు. ఆయన తరచూ కడప జిల్లా రాజకీయాలను పర్యవేక్షించేందుకు వీలు ఉండదు, అలాగని వేరే వారితో నడిపిస్తే వైఎస్సార్ ఎమోషన్ అన్నది జనంతో కలిసి రావడం లేదు, అందుకే ఏకంగా వైఎస్సార్ మనవరాలు, జగన్ పెద్ద కుమార్తెని ఈసారి కడప లోక్ సభ బరిలోకి దించడం ద్వారా జనాలకు వైఎస్సార్ ఫ్యామిలీని మరింత చేరువ చేయాలని ఆ విధంగా మొత్తం జిల్లాలో సీట్లను సొంతం చేసుకోవాలని వైసీపీ అధినాయకత్వం పక్కా ప్లాన్ తో ఉందని అంటున్నారు. ఇదిలా ఉంటే జగన్ పెద్ద జగన్ కుమార్తె రాజకీయ ప్రవేశానికి రంగం సిద్ధం అవుతోంది అంటూ పెద్ద ఎత్తున కడప జిల్లాలో రాజకీయ ఊహాగానాలు అయితే చెలరేగుతున్నాయని అంటున్నారు. ఇక వైసీపీ వర్గాల నుంచి కూడా చూస్తే ఈ ప్రచారంలో నిజం ఉందా అంటే అవును అన్నట్లుగానే వార్తలు వస్తున్నాయని చెబుతున్నారు. వైఎస్ జగన్ పెద్ద కుమార్తె హర్షా రెడ్డి విదేశాలలో చదువుకున్నారు అన్నది తెలిసిందే. అయితే ఆమె 2029 ఎన్నికల నాటికి తన సొంత జిల్లా కడప నుంచే రాజకీయ అరంగేట్రం చేస్తారు అని ఊహాగానాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఆమెను కడప లోక్ సభ నుంచి పోటీ చేయించడం ద్వారా వైఎస్సార్ రాజకీయ వారసత్వాన్ని మరో తరానికి కూడా కొనసాగించాలని అలాగే వైసీపీ పట్టుని గట్టి పునాదిని మరింతగా బలోపేతం చేసుకోవాలని కూడా చూస్తున్నారు అని అంటున్నారు. ాశ్రీంశీ =ఘుం - పింగళి వెంకయ్యకు భారతరత్న...ఎందుకు ఆలస్యం ? కంచుకోట గానే సీటు : కడప లోక్ సభ సీటు నుంచి టీడీపీ గెలిచింది ఒకసారి మాత్రమే. అది కూడా 1984లోనే అని గుర్తు చేస్తున్నారు. మిగిలిన అన్ని సార్లూ కాంగ్రెస్ నుంచి కానీ వైసీపీ నుంచి కానీ వైఎస్సార్ కుటుంబమే గెలుస్తూ వస్తోంది.




వైఎస్సార్ నాలుగు సార్లు గెలిస్తే వైఎస్ జగన్ రెండు సార్లు కడప ఎంపీగా గెలిచారు. వైఎస్ వివేకా కూడా లోక్ సభ ఎంపీగా పనిచేశారు. ఇక 2014 నుంచి మూడు సార్లు కడప నుంచి ఎంపీగా గెలిచి వైఎస్ అవినాష్ రెడ్డి హ్యాట్రిక్ కొట్టారు. దాంతో హర్షా రెడ్డి కనుక పోటీ చేస్తే కచ్చితంగా గెలుస్తుందని కూడా ఆ పార్టీ నమ్ముతోంది. అంతే కాదు ఆ పరిధిలోకి వచ్చే అసెంబ్లీ సీట్లను కూడా వైసీపీ సునాయాసంగా గెలుచుకుంటుందని కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ాశ్రీంశీ =ఘుం - మరో భారీ ఉద్యమానికి బొద్దింకల పార్టీ సిద్ధం వ్యాపారాల్లోనూ కీలకం : ఇక వైఎస్ జగన్ పెద్ద కుమార్తె హర్షా రెడ్డి పారిస్‌లోని ప్రతిష్టాత్మక ఇన్సీడ్ బిజినెస్ స్కూల్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారని ఆమె ఈ మధ్యనే సాక్షి మీడియా గ్రూప్ కార్యకలాపాలలోని కొన్ని అంశాలను పర్యవేక్షిస్తున్నారని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక జగన్ కూడా కుటుంబ వ్యాపార వ్యవహారాల్లో తన ఇద్దరు కుమార్తెలకు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించేందుకు అన్ని రకాలైన చర్యలు తీసుకుంటున్నారని చెబుతున్నారు. దాంతో పాటుగా పెద్ద కుమార్తెని రాజకీయాల్లోకి తీసుకుని రావాలని కూడా జగన్ సీరియస్ గానే ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. అవినాష్ అసెంబ్లీకి : ఇక కడప ఎంపీ సీటుకు హర్షారెడ్డి పోటీ చేస్తే అవినాష్ రెడ్డిని అసెంబ్లీకి పోటీ చేయించాలని కూడా వైసీపీ అధినాయకత్వం నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు. బహుశా అది జమ్మలమడుగు అవుతుందని అంటున్నారు. అక్కడ వైసీపీ బలంగానే ఉంది. ఒకవేళ అది కాదు అనుకుంటే వేరే లోక్ సభ సీటు ఆయనకు కేటాయించవచ్చు అలా ఆయనకు పొలిటికల్ గా అకామిడేట్ చేస్తారు అని కూడా చర్చ సాగుతోంది. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉందో.

## స్వతంత్ర ఉద్యమంలో సామర్లకోట కేంద్ర బిందువు

### పుస్తకావిష్కరణ గోడపత్రికల ఆవిష్కరణ



సామర్లకోట, ఆగస్టు 12, జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లాలో స్వాతంత్ర ఉద్యమంలో కేంద్ర బిందువుగా నిలిచిన ప్రాంతం సామర్లకోట రైల్వే స్టేషన్ అని వంగలపూడి శివకృష్ణ అన్నారు. బుధవారం సామర్లకోట రైల్వే స్టేషన్ వద్ద స్వాతంత్ర ఉద్యమంలో సామర్లకోట పెద్దాపురం పుస్తక ఆవిష్కరణకు సంబంధించి గోడపత్రికను రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత వంగలపూడి శివకృష్ణ మాట్లాడుతూ 1893లో నిర్మించిన సామర్లకోట రైల్వే స్టేషన్ కు ఎంతో మంది మహనీయులు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, మౌలానా మహమ్మద్ అలీ, జవహర్లాల్ నెహ్రూ, సరోజినీ నాయుడు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి స్వాతంత్ర ఉద్యమకారులు సామర్లకోటకు విచ్చేసి సభలో సమావేశాలు నిర్వహించి సామర్లకోట పెద్దాపురంలోనీ పౌరులను స్వాతంత్ర ఉద్యమంలోకి ప్రోత్సహించడం జరిగిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో సామర్లకోట, పెద్దాపురం సంబంధించి పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని 14వ తేదీ శుక్రవారం సాయంత్రం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం సమీపన గల మహాత్మా గాంధీ పార్క్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వాములైన ఎంతోమంది మహానుభావులు సామర్లకోట రైల్వే స్టేషన్ కి రావడం జరిగిందని, దానికి సంబంధించి ఆనాటి విషయాలు గుర్తు చేస్తూ రచయిత వంగలపూడి శివరామకృష్ణ గోడపత్రికను ఆవిష్కరించడం జరిగిందన్నారు. తన రచనల ద్వారా ప్రజలను చైతన్య పరచడం అభినందనీయమన్నారు. సుసంపన్నమైన దేశం భారతదేశమని, ప్రతి పౌరుడు బాధ్యతగా తమ బాధ్యతలు నిర్వహిస్తూ, పౌరులు అందరూ దేశాభివృద్ధికి కృషి చేస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకుంటూ, దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గణితవధాని తోటకూర సాయి రామకృష్ణ, సామర్లకోట ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు, జనసేన నాయకులు సరోజ వాసు, మడగల శ్యామ్, రెడ్డిపల్లి రమణమూర్తి, పెదిరెడ్డి నరేష్, క్రాంతి కుమార్, కరణం భాను, బాలం హరి, సిరిపురపు శ్రీనివాస్, విల్లా లక్ష్మి వడ్డి సత్యనారాయణ, నవీన్ నాని, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిపై వనదుర్గమ్మ ఆలయంలో ఘనంగా "ప్రత్యంగిరా హోమం"



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు -12 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరిపై బుధవారం అమావాస్య పురస్కరించుకుని, రత్నగిరి క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మ ఆలయంలో ప్రత్యంగిరా హోమం ఘనంగా నిర్వహించారు. ప్రజలను దుష్ట శక్తులు, శత్రువుల భాధల నుండి రక్షించి, సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు, సర్వజనహితం కొరకు ఋత్విక బృందం ఆద్వర్యంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు. దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు ఈ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ముందుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించి ప్రత్యంగిరా దేవతలను ఆవాహనం చేసారు. వేద మంత్రోచ్చరణ నడుమ ప్రత్యంగిర హోమాన్ని ప్రారంభించారు. మండపారాధన, కళశస్థాపన, జపములు, తర్పణములు అనంతరం వేద మంత్రోఛ్ఛారణ, మంగళ వాయిద్యాల నడుమ పవిత్ర హోమ ద్రవ్యాలను షోడశోపచార పూజలు నిర్వహించి, హోమగుండంలో సమర్పించి, ప్రత్యంగిర హోమానికి పూర్ణాహుతి గావించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు మరియు వేద పండితులు, వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ చక్రధరరావు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ 2025కు మద్దతుగా కాకినాడలో ఉపాధ్యాయుల 'ఆత్మగౌరవ సదస్సు'




కాకినాడ సిటీ ఆగస్టు 12 జి ఎస్ బి వార్త: మెగా డీఎస్సీ 2025 నియామకాలపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ ఉపాధ్యాయులు బుధవారం కాకినాడ డీఎస్ఏ గ్రౌండ్స్‌లో 'ఆత్మగౌరవ సదస్సు' నిర్వహించారు. కాకినాడ, కోనసీమ, అల్లూరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చారు. ఈ సందర్భంగా డీఎస్ఏలోని ధ్యాన్ చంద్ విగ్రహానికి నివాళులు అర్పించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం డీఎస్ఏ గ్రౌండ్స్ నుంచి నాగమల్లితోట జంక్షన్ వరకు 'ఆత్మగౌరవ ర్యాలీ' నిర్వహించారు. డీఎస్సీ 2025 నియామకాలపై కుట్రలు చేయొద్దంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. డీఎస్సీ నియామకాలపై విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు వాస్తవాలను వెల్లడిస్తున్నప్పటికీ, రాజకీయ ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని ఉపాధ్యాయులు మండిపడ్డారు. ఎంపికైన అభ్యర్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దని స్పష్టం చేశారు. డీఎస్సీ 2025పై కుట్రలకు పాల్పడే ప్రయత్నాలను సహించబోమని, అభ్యర్థుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు, డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు విద్యార్థుల ఎంపిక

అనపర్తి ఆగస్టు 12 (జి ఎస్ బి వార్త ) : నియోజకవర్గ కేంద్రం అనపర్తి శ్రీరామారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులగం వెంకట్ రెడ్డి తెలియజేశారు. ఒకే పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల ఉపాధ్యాయుల అంకిత భావానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నల్లమిల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ.. అనపర్తి మండలం నుండి 34 మంది విద్యార్థులు ఎంపికై తూర్పుగోదావరి జిల్లాలో అనపర్తి మండలం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అంతేగాక ఈ సంవత్సరం మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కూడా అనపర్తి మండలం జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఎంపికైన విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను సత్తిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సీబీసీఎన్‌సీ వివాదాస్పద స్థలంలో ఆక్రమణలను అడ్డుకోవాలి

### ఆర్పీఐ (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షుడు డా. పిట్టా వరప్రసాద్



కాకినాడ సిటీ ఆగస్టు 12 జి ఎస్ బి వార్త : కాకినాడ కలెక్టరేట్, జిల్లా పరిషత్ కార్యాలయాలను ఆనుకుని ఉన్న సీబీసీఎన్‌సీ వివాదాస్పద స్థలంలో జరుగుతున్న ఆక్రమణలను తక్షణమే అడ్డుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. పిట్టా వరప్రసాద్ డిమాండ్ చేశారు. వివాదంలో ఉన్న సి బి సి ఎన్ సి సంబంధించిన స్థలంలో కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్నారని, అంతేకాకుండా ఆర్‌డీఓ పేరు, హోదాను ఉపయోగిస్తూ తమ చర్యలకు అధికారుల మద్దతు ఉన్నట్లుగా ప్రచారం చేయడం అత్యంత ఆందోళనకరమైన విషయం అని ఆయన పేర్కొన్నారు. ఇది కబ్జాదారుల బరితెగింపుకు నిదర్శనమని విమర్శించారు. వివాదాస్పద స్థలానికి సంబంధించి పూర్తి రికార్డులను పరిశీలించకుండా ఎలాంటి నిర్మాణాలు, కంచెలు లేదా ఇతర ఆక్రమణలకు అనుమతి ఇవ్వకూడదని ఆయన కోరారు. స్థలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, హక్కులు, గతంలో జారీ చేసిన ఉత్తర్వులు, కోర్టు వివాదాలు మరియు ప్రస్తుత స్థితిగతులను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అధికారుల పేర్లను దుర్వినియోగం చేస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖల సమన్వయంతో స్థలాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డా. పిట్టా వరప్రసాద్ కోరారు. ప్రభుత్వ స్థలాలు, ప్రజా ఆస్తులు కబ్జాలకు గురైతే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని సమగ్ర విచారణకు ఆదేశించి, వివాదాస్పద స్థలంలో జరుగుతున్న అన్ని రకాల ఆక్రమణలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అధికారుల పేర్లను ఉపయోగించి ఎవరైనా అక్రమ చర్యలకు పాల్పడితే, ఆ విషయాన్ని కూడా విచారించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) తరఫున డా. పిట్టా వరప్రసాద్ కోరారు.

## సత్యదేవ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని పునరుద్ధరించాలి

### ఖాళీ ప్లేట్లలో విద్యార్థులు నిరసన




అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 12 : అన్నవరం దేవస్థానం ఆద్వర్యంలో నిర్వహించబడుచున్న శ్రీసత్యదేవ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాలని ఎస్ ఎఫ్ ఐ, విద్యార్థులు ఈ మేరకు డిమాండ్ చేసారు. భారత విద్యార్థి ఫెడరేషన్ శంఖవరం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జూనియర్ కళాశాల వద్ద నుండి టోల్ గేటు వరకు ర్యాలీ గా వచ్చి విద్యార్థులు కాళీ ప్లేట్లతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు, మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు సుమారు 40 గ్రామాల నుంచి వచ్చి దేవస్థానం జూనియర్, డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్నారని, అటువంటి కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి, మూడురోజులు తర్వాత నిలుపదల చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో పలు దేవస్థానాల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థలకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. అన్నవరం లాంటి పెద్ద దేవస్థానం లో విద్యార్థులకు భోజనం అందించి, దేవస్థానం ప్రతిష్ట కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శంఖవరం మండల కార్యదర్శి ఏసు బాబు, మండల నాయకులు రామకృష్ణ, కళాశాల కమిటీ అధ్యక్షులు లోహిత, కార్యదర్శి శివ, కళాశాల కమిటీ సభ్యులు వందలాది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. త్వరలోనే అమలు శ్రీ సత్యదేవ కళాశాలల విద్యార్థులకు త్వరలోనే మధ్యాహ్నం భోజనం అమలుకు 'కసరత్తు' చేస్తున్నట్లు దేవస్థానం అధికారులు పేర్కొన్నారు. "దేవస్థానం నిధుల నుండి విద్యార్థులందరికీ మధ్యాహ్నం భోజనం అందజేయుటకు సంబందించిన "అంశం" ఇటీవల నిర్వహించిన పాలకమండలి సమావేశంలో ఆమోదం పొందిందని, త్వరలోనే అమలవుతుందన్నారు".

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



కోరుకొండ ఆగస్టు 12 (జిఎస్ బి వార్త) : యువత క్రీడల్లో రాణించి, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మన ప్రాంతానికి మరియు సంస్థలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆకాంక్షించారు. యూత్ స్పోర్ట్స్ అండ్ యాక్టివిటీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (హాహా) ఆధ్వర్యంలో ధర్మశాలలో నిర్వహించిన'హాహా నేషనల్ లెవల్ ఛాంపియన్‌షిప్-2026' పోటీలలో పాల్గొన్న విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు మెరిట్ సర్టిఫికేట్లు మరియు పతకాలు సాధించి విజేతలుగా నిలిచారు. హిమాచల్ ప్రదేశ్‌లోని లారెన్స్ పబ్లిక్ స్కూల్ వేదికగా ఇటీవల జరిగిన ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులందరినీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు:ఏడిద యాషువ ఇమ్మాన్యుయేల్ (అండర్-14): గాడాల గ్రామం,గ్నానూ స్కూల్. మల్లవరపు అశ్విన్ (అండర్-14): బొబ్బిల్లంక గ్రామం, లాస్లేట్ స్కూల్, తొర్రేడు. అక్కిన యస్వంత్ (అండర్-14): బొబ్బిల్లంక గ్రామం, లాస్లేట్ స్కూల్, తొర్రేడు. చెల్లుబోయిన సతీష్ (అండర్-14): కాటవరం గ్రామం, లాస్లేట్ స్కూల్, తొర్రేడు. అండిబోయిన వెంకట కావ్య శ్రీ (అండర్-17): ధవళేశ్వరం,గ్నారా గర్ల్స్ హై స్కూల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దీవించారు. క్రీడాకారులకు ప్రభుత్వ మరియు స్థానిక స్థాయిలో ఎప్పుడూ తగిన ప్రోత్సాహం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోచ్ పిలి అరుణ్ కుమార్ తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి ప్రీ స్కూల్ శిక్షణ



**రాజమహేంద్రవరం, ఆగస్టు 12 :** రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు 2026 సంవత్సరానికి సంబంధించిన జ్ఞాన జ్యోతి ప్రీ స్కూల్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి ఆర్యాపురంలోని నన్నయ్య మున్సిపల్ హైస్కూల్లో స్కూల్ ఎడ్యుకేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో 11,12,13 తేదీలలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని, రెండవ విడతలో 22,24,25 తేదీలలో కొనసాగుతాయని ఐసిడిఎస్ సిడిపిఓ జి. గౌరమ్మ తెలిపారు. పిల్లల్లో ఐదు రకాల వికాసాలు అభివృద్ధి చెందడానికి అంగన్వాడి కేంద్రాలలో ఎలాంటి విద్యా విధానం అనుసరించాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు బి.వరలక్ష్మి, ఆర్.బేబీ రాణి, కె. మోహన లక్ష్మి,పి. మధు రామలక్ష్మి,ఏ. శశి కళ, వైవి దుర్గం పాల్గొన్నారు.

## దైనాందిన జీవితంలో క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరిక దారుఢ్యం పెంపొందిస్తాయి

### జిల్లా కలెక్టర్ డా.ఆర్ మహేష్ కుమార్.



అమలాపురం(జిఎస్ బి వార్త) : దైనాందిన జీవితంలో క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరిక దారుఢ్యం, ప్రశాంతతను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యార్థి విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. బుధవారం అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యువ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి రాష్ట్రస్థాయిలలో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించే ఉద్దేశంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడ ఆధ్వర్యంలో అమరావతి ఛాంపియన్షిప్ -2026 కార్యక్రమంలో పాల్గొని విద్యార్థి విద్యార్థినిలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ యువ క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మీ క్రమశిక్షణ కష్టపడి పనిచేసేతత్వం, పట్టుదల క్రీడా స్ఫూర్తి మన జిల్లాకు గొప్ప బలమని, మనమందరం కలిసి అమరావతి ఛాంపియన్షిప్ – 2026 ను విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని క్రీడాకారులను కలెక్టర్ తెలియజేశారు. క్రీడలు మనిషి శక్తిని కొత్త పుంతలు తొక్కించడంతో పాటు మనోరంజక సాధనాలలో ముఖ్యమైన భాగం అయిపోయిందని కలెక్టర్ తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజోలు,రామచంద్రపురం, అమలాపురం, మమ్మిడివరం, కొత్తపేట, పి. గన్నవరం నియోజకవర్గాలలో యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించే దిశగా నియోజకవర్గం సెలక్షన్ ట్రయల్స్ జులై 21 నుండి జూలై 31 వరకు అండర్- 17, అండర్-23 బాలురు బాలికలు పోటీలు విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 12,13 తేదీలలో జిల్లాస్థాయి ఛాంపియన్షిప్ కమ్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆగస్టు 12 తేదీన జట్టు క్రీడలు మరియు అథ్లెటిక్స్ భాగమైన భాస్కట్ బాల్, హాకీ,ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలు జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్ కం సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 13 తేదీన వ్యక్తిగత క్రీడలలో భాగమైన అర్చరి, బ్యాట్మెంటన్ చెస్ బాక్సింగ్ వెయిట్ లిఫ్టింగ్ యోగ తదితర క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు అనంతరం ఈ పోటీలలో ప్రతిభ చూపిన యువ క్రీడాకారులు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్-2026న పాల్గొనే అవకాశం వస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ -2026 తిరుపతిలో ఆడుటకు ఏపీఎస్ఆర్టీసీ వారి సహకారంతో క్రీడాకారులకు బస్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి విజేతలకు ప్రోత్సహించేందుకు 91,90000 ప్రైజ్ మనీ సొంతం చేసుకునే విధంగా క్రీడాకారులు మరింత ఉత్సాహాన్ని ప్రేరణను పెంపొందించుకోవాలని కలెక్టర్ కోరారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ సెలెక్ట్ అయిన యువ క్రీడాకారులను సకాలంలో హాజరయ్యేలా కోచ్ లు,మేనేజర్లు, పీఈటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్రీడలను సహకరించిన జిల్లా యంత్రాంగం మండల అధికారులు ప్రధానోపాధ్యాయులు కోచ్ లు మేనేజర్లు పీఈటీలు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ యువ క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ఐక్యమత్యంతో క్రీడలు సాధించుకుని రావాలని అనంతరం మీ ప్రతిభకు ప్రజా ప్రతినిధులతో కలిసి హృదయపూర్వక ఆహ్వానము తెలియజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అముడ చైర్మన్ స్వామి నాయుడు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి వి ఆర్. రుద్ర, స్కూల్ గేమ్ సెక్రటరీలు కే ఈశ్వర్ ఏ ఎస్ ఎస్ రమాదేవి ఎస్జీఎఫ్ లు, జిల్లా పిఈటిలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ హటావో దేశ్ బచావో

### సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యకర్తలు




గోకవరంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ హటావో దేశ బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. ఏగుపాటి అర్జునరావు సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర సభ్యుడు.నాయకత్వం వహించారు . ముఖ్య అతిథి గా బుగత బంగారావు సిపిఐ యం యల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆయన మాట్లాడుతూ దేశాన్ని పాలించే కాషాయ మూకలు విభజన రాజకీయాలు చేసి దేశాన్ని పాలించే వాళ్లె ప్రాంతీయ తత్వాల్ని రెచ్చగొడుతున్నారని కులాల మధ్యన చిచ్చు పెడుతున్నారు. మెజార్టీ మతాన్ని మైనార్టీ మతాలపై ఉసుకొలుపుతున్నారని ఈ రకంగా చేస్తున్నటువంటి విధానాల వల్ల దేశం అనేక రకాలుగా నష్టపోతాం ఉందని అందుచేత దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని దీనిపై చాలా పెద్ద ఎత్తున యువకులు ఉద్యమం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలో వంచగలిగారని దేశాన్ని రక్షించాలి అంటే మోడీని పదవులు నుండి దింపవలసినటువంటి అవసరం ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని అన్ని రకాలుగా తూట్లు పోడుస్తున్నారు అని రాజ్యాంగ వ్యవస్థలో ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని చోపించి ప్రభుత్వ సంస్థలు కూడా నిర్వీర్యం చేస్తున్నారు. అందుచేత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు .ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని ఇతరులపై ద్వేషం పెంచకుండా సామరస్యంగా స్నేహంగా జీవించవలసినటువంటి అవసరం ఉందని ఈ దేశంలో పుట్టిన పౌరులందరికీ కూడా ఓటు హక్కుని రద్దు చేయకూడదని వలస కార్మికులు వరుస కార్మికులు కూడా ఓటు హక్కు ని కల్పించాలని వారికి నచ్చని వారిపై అణిచివేతల పర్వం కొనసాగుతూ ఉందని ఇప్పటికీ కూడా కేసులను నమోదు చేస్తున్నారని మోడీ మేము ఎటువంటి పరిస్థితుల్లోనూ కేసులు నమోదు చేయ్యం అని హామీ ఇచ్చి మాట తప్పారు అని అన్నారు..భారతదేశానికి స్వాతంత్రం పోరాట వారసత్వం ఉన్నటువంటి పార్టీలు పక్కకు పోయి బ్రిటిష్ వారసత్వం కలిగినటువంటి పార్టీలు ఇవాళ అధికారులు ఉన్నాయని అందుచేత భారతదేశాన్ని రక్షించు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది .మరో స్వాతంత్ర పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చి దేశంలో వ్యవసాయ కూలీలు ఉన్న ఒకే ఒక చట్టం జాతీయ ఉపాధి చట్టం అని దీన్ని తూట్లు పోడసి అన్ని రకాలుగా కూడా నాశనం చేస్తున్నారని అందుచేత జి రాంజీ పథకాన్ని రద్దు చేసి జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి 200 రోజులు పని దినాలు కల్పించి కనీస వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు. దిమ్మతి అప్పారావు నాగులపల్లి రమణ పినపర్తి నాగేషు గుమ్మడి దేవి నలమాటి సన్యాసిరావు వీరా బత్తుల లోవ రాజు వీర బత్తుల చిన్నాఅబ్బు నాగులపల్లి కోటామ్మా పందిరి కాటయ్య ఆయిల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియకు సహకరించండి

### దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు

అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 12 : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సత్యగిరి కొండ భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియకు అంతా సహకారం అందించి, సత్యదేవుని కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు సూచించారు. గత మూడు రోజులుగా దేవస్థానం సత్యగిరి కొండ సర్వే ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోంది. ఈ సర్వే నిర్వహణలో భాగంగా బుధవారం దేవస్థానం మరియు రెవెన్యూ అధికారులు సర్వే పనులు చేపడుతుండగా, పోడు వ్యవసాయం చేసుకునే కొందరు వ్యక్తులు సర్వేను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ విషయంపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి సూర్య చక్రధరరావు తక్షణమే ఆ ప్రాంతానికి చేరుకుని, ఆటంకం కలిగించిన వ్యక్తులతో నేరుగా మాట్లాడారు. దేవస్థానం భూముల సరిహద్దు సర్వే ప్రక్రియ సక్రమంగా జరగడం వల్ల అందరికీ మేలు జరుగుతుందని వారికి నచ్చజెప్పారు. ఏవైనా అభ్యంతరాలు, సమస్యలు ఉంటే సర్వే పూర్తయిన తరువాత పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీనికి విరుద్ధంగా సర్వేని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టరీత్యా చర్యలుంటాయన్నారు. ఈఓ ప్రతిపాదనకు వారంతా సానుకూలంగా స్పందించడంతో, వివాదం సమసి సర్వే ప్రక్రియ తిరిగి సజావుగా సాగింది. ఈఓకు వినతి సమర్పించిన పోడు రైతులు అన్నవరం దేవస్థానం సత్యగిరి కొండను అనుకొని సుమారు 15 మంది దళిత రైతులు సాగు చేసుకుంటున్నారు. అటువంటి కొండపోడు వ్యవసాయంలో, 2018 –2019 సంవత్సరంలో స్వామివారి గిరి ప్రదక్షిణ రోడ్డును ఏర్పాటు క్రమంలో దానికి అనుకొని ఉన్న 15 మంది రైతుల యొక్క కొండపోడును జెసిబి లతో వాటిని ధ్వంసం చేసారని, రైతులకు ఇప్పటివరకు ఎటువంటి న్యాయం చేయకపోవడంతో వీరంతా ఈఓ కార్యాలయానికి చేరుకొని, తమకు న్యాయం చేసి, ఉపాధి కల్పించాలని వినతి పత్రం సమర్పించారు.





# సినీ కబుర్లు

## జ్యోతిక లాంటి అదృష్టం అందరికీ దక్కదు



సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ మళ్ళీ సినిమాల స్పీడ్ పెంచారు. అలాగే సక్సెస్ ట్రాక్ లో కొనసాగేందుకు గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ లో గానీ, ఈవెంట్స్ లో గానీ ఆయన మాట్లాడే మాటలు ఎప్పుడూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతుంటాయి. ఇక లేటెస్ట్ జరిగిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' మూవీ ఈవెంట్ లో కూడా ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఈవెంట్ కు హీరో సూర్యతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. వేడుకలో యాంకర్ సుమ.. "ఒక ఫ్యామిలీ హ్యాపీగా ఉండాలంటే డబ్బు ముఖ్యమా లేక వాళ్ళతో గడిపే సమయం ముఖ్యమా?" అని అడిగిన ప్రశ్నకు నాగవంశీ తనదైన శైలిలో ఫన్నీగా సమాధానమిచ్చారు. సినిమా ఇండస్ట్రీలో ఉన్నవాళ్ళు ఫ్యామిలీకి టైమ్ ఇవ్వడం చాలా కష్టమని, డబ్బులైనా ఇస్తాం కానీ టైమ్ ఇవ్వలేమని ఆయన చెప్పడం హైలెట్ అయ్యింది. ాశ్రీంశీ =ఖుఁ - చిరు టైటిల్ లీక్.. అసలు కథేంటి? అయితే సుమ వెంటనే పక్కనే ఉన్న సూర్యను చూపిస్తూ.. ఆయన తన భార్యకు ఎంత టైమ్ ఇస్తున్నారో చూడండి అని కౌంటర్ వేశారు. దానికి నాగవంశీ స్పందిస్తూ సూర్య, జ్యోతికల జంట గురించి ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. సూర్య లాంటి కేరింగ్ హస్బెండ్ దొరకాలని ఇండియాలో ఉన్న అమ్మాయిలందరూ కోరుకుంటారని, కానీ అలాంటి అదృష్టం జ్యోతిక గారికి మాత్రమే దక్కిందని ఆయన అన్నారు. సూర్య, జ్యోతికల మధ్య ఉన్న అన్యోన్యతను, వాళ్ళ బంధాన్ని ఉద్దేశించి నాగవంశీ చేసిన ఈ కామెంట్స్ అక్కడున్న వారందరినీ ఆకట్టుకున్నాయి. సూర్య తన ఫ్యామిలీకి ఎంత ఇంపార్టెన్స్ ఇస్తారో, ముఖ్యంగా జ్యోతిక పట్ల ఆయన చూపించే ప్రేమ గురించి ఇండస్ట్రీలో అందరికీ తెలిసిందే. నాగవంశీ ఆ విషయాన్నే సరదాగా ప్రస్తావించడం ఈవెంట్ కే హైలైట్ గా నిలిచింది. నాగవంశీ ఎప్పుడూ తన సినిమాల గురించి చాలా కాన్ఫిడెంట్ గా మాట్లాడుతుంటారు. 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఈవెంట్ లో కూడా ఆయన మూవీ సక్సెస్ మీద అంతే నమ్మకంతో కనిపించారు. ఆయన మాటలు, పంచుకున్న ఫన్నీ ఇన్సిడెంట్స్ ఈవెంట్ కు వచ్చిన ప్రేక్షకులను బాగా ఎంటర్టైన్ చేశాయి. ప్రస్తుతం నాగవంశీ చేసిన ఈ కామెంట్స్ కి సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సూర్య ఫ్యాన్స్ ఈ వీడియోలను తెగ షేర్ చేస్తూ తమ హీరో కేరింగ్ నేచర్ గురించి కామెంట్స్ పెడుతున్నారు. ఇక సినిమా విషయానికి వస్తే ఈ సినిమాలో సూర్య క్యారెక్టర్ డిఫరెంట్ షేడ్స్ లో ఉండనుందని ట్రైలర్ ద్వారా ఓ క్లారిటీ వచ్చేసింది. దర్శకుడు వెంకీ అట్లూరి కూడా చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాడు. ఇదివరకే సితార బ్యానర్ కు వెంకీ సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో మంచి లాభాలను అందించాడు. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

## చిరు టైటిల్ లీక్.. అసలు కథేంటి?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 158వ సినిమా టైటిల్ పై ప్రెజెంట్ ఇండస్ట్రీ వర్గాల్లో ఒకటే డిస్కషన్ నడుస్తోంది. రీసెంట్ గా ఒక కొరియన్ కనకరాజు ఈవెంట్ లో మాట్లాడుతూ టైటిల్ లీక్ చేశారు. చిరు లీక్స్ కొత్తేమీ కాదు. లేటెస్ట్ ట్రెండ్ లో ఆయన సరదాగా ఇలాంటి లీక్స్ వదులుతూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. ఇక లేటెస్ట్ గా ఆయన నోటి నుంచి 'కదిరి' అనే పదం బయటకు రావడంతో, ఫ్యాన్స్ లో స్పెక్యులేషన్స్ బాగా పెరిగిపోయాయి. ాశ్రీంశీ =ఖుఁ - జ్యోతిక లాంటి అదృష్టం అందరికీ దక్కదు: నాగవంశీ వెంటనే మ్యూజిక్ డైరెక్టర్ తమన్ స్పందించి దాన్ని ఆపే ప్రయత్నం చేసినా, ఆ చిన్న పదం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక 'కదిరి' అనగానే ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న ప్రసిద్ధ ఊరు అందరికీ గుర్తుకొస్తుంది. అయితే ఈ పేరుకు గా చాలా కథనాలు ఉన్నాయి. అయితే ఇవన్నీ ఆ ప్రాంతానికి ఉన్న చరిత్ర మాత్రమే. ఇక చిరంజీవి సినిమా టైటిల్ లో రాబోయే 'కదిరి' అనే పదానికి కథతో ఎలాంటి సంబంధం ఉందనేది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది. ఇది ఒక స్పెసిఫిక్ లోకేషన్ కు సంబంధించిన రెఫరెన్సా, లేక సినిమాలో చిరంజీవి ప్లే చేసే క్యారెక్టర్ ఐడెంటిటీనా అనే సందేహాలు వస్తున్నాయి. లేదా ఆ పేరు వెనుక ఏదైనా పవర్ ఫుల్ సింబాలిక్ మీనింగ్ ఉందా అనేది మూవీ లవర్స్ ఆలోచన. దర్శకుడు బాబీ కొల్లి గతంలో 'వాల్తేరు వీరయ్య' లో లోకేషన్ ఫ్లేవర్ ని హీరో క్యారెక్టర్ బ్రాండింగ్ తో మిక్స్ చేసి చూపించారు. ఆ సెంటిమెంట్ తోనే ఈ కొత్త ప్రాజెక్ట్ కి కూడా అలాంటి మాస్ టైటిల్ డిజైన్ చేస్తున్నారేమో అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అఫీషియల్ గా అనౌన్స్ చేసేంత వరకు ఈ విషయంలో ఒక క్లారిటీ రాదు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ను కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా, అనస్వర రాజన్, నివేథా పేతురాజ్, ప్రియమణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంక్రాంతికి ఈ సినిమాను ఆడియన్స్ ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ గ్యాప్ లో వస్తున్న బర్త్ డే అప్డేట్ పై అందరి ఫోకస్ పడింది. ఆగస్టు 22న చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఈ సినిమా అఫీషియల్ టైటిల్ గ్లింప్స్ విడుదల కానుంది. ఆ టీజర్ బయటకు వస్తే కానీ 'కదిరి' అనేది మెగా158 ఫైనల్ టైటిల్ లో భాగమా కాదా, అసలు ఆ పేరు వెనుక ఉన్న అసలైన సీక్రెట్ ఏంటనేది రివీల్ అవ్వదు. ఆలోపు వస్తున్న ఈ రూమర్స్ మాత్రం సినిమాపై బజ్ ను మరింత పెంచుతున్నాయి. ఇక మరోవైపు మెగాస్టార్ విశ్వంభర విడుదలకి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే.

## ఏడాదికి ఒక్క సినిమా కూడా లేదా? చరణ్ ఫిల్మోగ్రఫీపై ఫ్యాన్స్ రియాక్షన్!



ఒకప్పుడు మన టాలీవుడ్ స్టార్ హీరోలు ఏడాదికి పది నుంచి పదిహేను సినిమాలు రిలీజ్ చేస్తూ అభిమానులను అలరించేవాళ్ళు. సూపర్ స్టార్ కృష్ణ, మెగాస్టార్ చిరంజీవి లాంటి దిగ్గజాలు దీనిని చేసి చూపించారు. కానీ ఇప్పుడు పాన్ ఇండియా ట్రెండ్ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రెండేళ్లకు లేదా మూడేళ్లకు ఒక్క సినిమా వస్తేనే ఎక్కువైపోయింది. తాజాగా రామ్ చరణ్ ఫిల్మోగ్రఫీ, ఆయన చేస్తున్న సినిమాల స్పీడ్పై సోషల్ మీడియాలో మెగా అభిమానులు , సినీ ప్రేమికుల మధ్య ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. 19 ఏళ్ల కెరీర్.. కేవలం 16 సినిమాలు మాత్రమే: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చిత్ర పరిశ్రమలోకి వచ్చి దాదాపు 19 సంవత్సరాలు పూర్తయింది. అయితే ఇప్పటివరకు ఆయన నటించిన చిత్రాలు కేవలం 16 మాత్రమే కావడం గమనార్హం. ఇందులో 'ఆచార్య'లో చేసిన అతిథి పాత్ర కూడా ఉంది. అంటే ఏడాదికి ఒకటి కూడా లేదు. భారీ అంచనాలతో వచ్చిన 'గేమ్ ఛేంజర్' బాక్సాఫీస్ వద్ద నిరాశపరచడంతో, అంత సమయం కేటాయించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మొన్న వచ్చిన పెద్ది మూవీ ఎంతో కష్టపడితే కాస్త ఆ మాత్రం రిజల్ట్ వచ్చింది. చరణ్ సినిమా షూటింగ్ నెమ్మదిగా సాగుతుండటంతో, సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలై కిరణ్ అబ్బవరం తో పోలికలు చేస్తూ పోస్టులు పెరుగుతున్నాయి.. ఆరేళ్ల క్రితం పరిశ్రమలోకి వచ్చిన యంగ్ హీరో కిరణ్ అబ్బవరం అప్పుడే 15 సినిమాలు పూర్తి చేయగా, చరణ్ 19 ఏళ్లలో 16 సినిమాలు మాత్రమే చేశారంటూ ట్రోలర్స్ కామెంట్లు చేస్తున్నారు. ఇక ఈ పోలిక సమంజసం కాకపోయినా, చరణ్ వేగం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందనేది అందరి అభిప్రాయం. కథల ఎంపికపై చరణ్ పునరాలోచించుకోవాలా?: డైరెక్టర్ల బ్రాండ్ ఇమేజ్ను మాత్రమే నమ్ముకోకుండా, తన సొంత ఇమేజ్ మరియు మార్కెట్కు సరిపోయే కథలను ఎంచుకోవడంపై చరణ్ దృష్టి పెట్టాలని విశ్లేషకులు భావిస్తున్నారు. దర్శకులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో పాటు అవసరమైనప్పుడు మార్పులు చేర్పులు సూచించడం ముఖ్యం. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాలో చిరంజీవి గారు వెంకటేష్ పాత్రను సూచించినట్లే, కథలో అవసరమైన సలహాలు ఇవ్వడం వల్ల సినిమా అవుట్పుట్ మెరుగ్గా వస్తుంది. నిజానికి ఈ నెమ్మదితనం ఒక్క రామ్ చరణ్ సమస్య మాత్రమే కాదు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కూడా పాన్ ఇండియా ప్రాజెక్టుల వల్ల చాలా సమయం తీసుకుంటున్నారు. ఉన్నంతలో రెబల్ స్టార్ ప్రభాస్ మాత్రమే విభిన్నమైన కథలను ఎంచుకుంటూ వరుసగా సినిమాలు షూటింగ్స్ పూర్తి చేస్తూ కాస్త బెటర్గా కనిపిస్తున్నారు. స్టార్ హీరోలు పాన్ ఇండియా సినిమాలు చేయడం మంచిదే అయినా, మరీ ఇన్నేళ్ల సమయం కేటాయించడం వల్ల అభిమానుల నిరీక్షణ భారమవుతోంది. రామ్ చరణ్ తన తదుపరి ప్రాజెక్టు సుకుమార్ తో చేయబోయే 'ఆర్సి 17' చిత్రాలను వేగంగా పూర్తి చేసి, వరుస సినిమాలతో అలరించాలని మెగా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## రూ. 4 కోట్ల నష్టం వెనుక నిజం ఇదేనా? విష్ణు విశాల్ రివీల్!



కోలీవుడ్ వర్గాల్లో ప్రస్తుతం వర్సటైల్ యాక్టర్ విష్ణు విశాల్ మరియు దర్శకుడు అరుణ్రాజా కామరాజ్ మధ్య నడుస్తున్న వివాదం పెద్ద ఎత్తున హాట్ టాపిక్గా మారింది. విష్ణు విశాల్ రూ. 25 కోట్ల అడ్వాన్స్ తీసుకుని సినిమా నుంచి తప్పుకున్నారని, అందుకే ఆయనపై డైరెక్టర్స్ యూనియన్లో ఫిర్యాదు చేశారంటూ ఒక వార్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. అయితే ఈ ప్రచారం వెనుక ఉన్న అసలు నిజాలు, అసలు కథ వేరే ఉందంటూ తమిళ చిత్రసీమ వర్గాల నుంచి సరికొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ వివరాలు ఇలా వున్నాయి.. రూ. 25 కోట్ల అడ్వాన్స్ రూమర్.. నెటిజన్ల ట్రోలింగ్: గతంలో 'గట్ట కుస్తీ 2' ప్రమోషన్ల సమయంలో విష్ణు విశాల్ చేసిన కొన్ని వ్యాఖ్యల వల్ల నెటిజన్లు ఆయనను వరుసగా ట్రోల్ చేస్తూ వచ్చారు. సరిగ్గా ఇదే సమయంలో, ఆయన ఒక సినిమా ప్రాజెక్ట్ కోసం రూ. 25 కోట్లు అడ్వాన్స్ తీసుకుని, తర్వాత తప్పుకోవడం వల్ల ప్రాజెక్ట్ ఆలస్యమైందని, దీంతో దర్శకుడు అరుణ్రాజా కామరాజ్ డైరెక్టర్స్ యూనియన్లో ఫిర్యాదు చేశారనే వార్త వైరల్ అవ్వడంతో నెటిజన్లు విష్ణు విశాల్పై తీవ్రంగా విరుచుకుపడ్డారు విష్ణు విశాల్ సపోర్టర్ల వర్షన్: అయితే, ఈ వ్యవహారంలో కోలీవుడ్ వర్గాలు విష్ణు విశాల్కు మద్దతుగా మరో ప్రధాన విషయాన్ని వెలుగులోకి తెచ్చాయి. ఇక ఈ సినిమా ఒప్పందం కుదిరిన తర్వాత అరుణ్రాజా కామరాజ్ తన రెమ్యూనరేషన్లో దాదాపు 80 శాతం ప్రొడక్షన్ కంపెనీ నుంచి తీసుకున్నారు. కానీ ఆయన బద్ధకం, నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్ట్ ముందుకు పడలేదు. అంతేకాకుండా, స్క్రిప్ట్ను పదే పదే మార్చడం వల్ల సినిమా బడ్జెట్ ఏకంగా మరో రూ. 4 కోట్లు పెరిగిపోయిందని వారు వెల్లడించారు. ప్రొడ్యూసర్స్ కౌన్సిల్లో ఫిర్యాదుకు విష్ణు విశాల్ రెడీ: ఈ సినిమాకు స్వయంగా విష్ణు విశాలే నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. దర్శకుడి ప్రవర్తన, ఆలస్యం కారణంగా దాదాపు 10 నెలల పాటు ఓపికగా నిరీక్షించిన విష్ణు విశాల్, చివరకు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఇక బడ్జెట్ పెంచేసి ప్రాజెక్ట్ను ఆలస్యం చేసినందుకు గానూ అరుణ్రాజా కామరాజ్పైనే ప్రొడ్యూసర్స్ కౌన్సిల్లో ఫిర్యాదు చేయడానికి విష్ణు విశాల్ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇరువైపులా పరస్పరం ఆరోపణలు చేసుకుంటుండటంతో అసలు ఎవరిది తప్పు, ఎవరు నష్టపోయారనే దానిపై సినీ ప్రియుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రస్తుతానికి ఇవన్నీ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలు మాత్రమే కాబట్టి, ఇద్దరిలో ఎవరో ఒకరు నోరు విప్పి అధికారికంగా ప్రకటన చేస్తే కానీ అసలు నిజం బయటకు రాదు. ఇక త్వరలోనే రాబోయే న్యాయపరమైన చర్యల ఆధారంగా ఈ వివాదానికి ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## యూట్యూబ్లో ఉన్న నాగార్జున 'శాంతి క్రాంతి'కి అంత డిమాండ్?




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం క్లాసిక్ సినిమాలను 4ఖ టెక్నాలజీతో రీమాస్టరింగ్ చేసి థియేటర్లలోకి తీసుకురావడం పెద్ద ట్రెండ్గా మారింది. ఈ క్రమంలోనే అక్కినేని నాగార్జున అభిమానులు .. 80, 90ల కాలం నాటి సినీ ప్రియుల దృష్టి నాగార్జున నటించిన హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం -శాంతి క్రాంతి-పై పడింది. ప్రస్తుతం యూట్యూబ్లోనే అందుబాటులో ఉన్న ఈ సినిమాను మళ్లీ బిగ్ స్క్రీన్పై చూడాలని ఆశపడుతున్న అభిమానులు, దీనిని 4ఖ నాణ్యతతో రీ-రిలీజ్ చేయాలంటూ నిర్మాణ సంస్థకు ఫోన్లు చేసి మరీ విజ్ఞప్తులు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ రోజుల్లో బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించలేక డిజాస్టర్గా నిలిచిన.. పైగా నిర్మాతకు భారీ అప్పులు మిగిల్చిన ఒక సినిమాను ఇప్పుడు అభిమానులు ఏరికోరి థియేటర్లలో చూడాలనుకోవడం నిజంగా ఒక విడ్డూరమే. అయితే ఈ చిత్రానికి ఉన్న ప్రత్యేకత ఏమిటంటే.. కన్నడ నటుడు, దర్శకుడు వి. రవిచంద్రన్ ఆ కాలంలోనే ఈ సినిమాను ఎంతో అడ్వాన్స్డ్ థింకింగ్ - హై టెక్నికల్ వ్యాల్యూస్తో తెరకెక్కించారు. నాలుగు భాషల్లో (తెలుగులో నాగార్జున, కన్నడంలో రవిచంద్రన్, తమిళం- హిందీలో రజనీకాంత్.. ఇలా వేర్వేరు అగ్ర హీరోలతో ఒకే సమయంలో ఈ ప్రయోగాత్మక చిత్రాన్ని రూపొందించడం అప్పట్లో ఒక గొప్ప సాహసంగా నిలిచింది. ాశ్రీంశీ =ఖుఁ - చిరు టైటిల్ లీక్.. అసలు కథేంటి? సమాజంలో ఆర్గాన్ ట్రాన్స్ప్లాంటేషన్ (అంగమార్పిడి) .. పిల్లల అపహరణల వెనుక ఉన్న ఒక విలన్ బ్లాక్ మార్కెట్ ముఠాపై పోరాడే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్గా నాగార్జున కనిపించారు. ఇందులో పోలీసాఫీసర్గా నాగార్జున చూపించిన స్టైలిష్ పెర్ఫామెన్స్, ఆయన లుక్స్ ఇప్పటికీ డీసెంట్గా అలరిస్తాయి. ఇక అందాల భామ జూహీ చావ్లాతో నాగార్జున రొమాంటిక్ సీన్లు, హంసలేఖ అందించిన మెలోడియస్ పాటలు .. చార్ట్బస్టర్ ట్రాక్స్ అప్పట్లో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకున్నాయి. రామ్ చరణ్తో గోల్డెన్ ఛాన్స్ అలా మిస్ చేసుకున్న నిర్మాత సాంకేతికంగా ఎంత అడ్వాన్స్డ్గా ఉన్నా అత్యధిక బడ్జెట్ - భారీ నిర్మాణ వ్యయం కారణంగా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా విఫలమైంది. నాలుగు భాషల్లో నిర్మించడం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగిపోయి.. చివరికి నిర్మాణ సంస్థకు అప్పట్లోనే దాదాపు రూ. 15 కోట్ల వరకు అప్పులు మిగిల్చింది. రవిచంద్రన్ కెరీర్లోనే ఇది ఒక పెద్ద ఆర్థికంగా కోలుకోలేని పంచ్ ఇచ్చిన చిత్రం. ఈ సినిమాలోని క్వాలిటీ, టెక్నికల్ మేకింగ్ - విజువల్స్ విషయంలో సినీ ప్రేమికుల్లో ఎప్పుడూ ఒక ప్రత్యేక గౌరవం ఉంది. అందుకే ప్రస్తుతం నడుస్తున్న 4ఖ రీ-రిలీజ్ ట్రెండ్లో -శాంతి క్రాంతి- సినిమాను గనుక రీమాస్టరింగ్ చేస్తే.. అది ఒక సరికొత్త విజువల్ ట్రీట్గా మారుతుందనడంలో సందేహం లేదు. ఈ సినిమాకు గనుక రీ-రిలీజ్ ఆదరణ లభిస్తే.. నాగార్జున కెరీర్లో ఫ్లాపులుగా ముద్ర పడి ప్రత్యేకత ఉన్న సినిమాలుగా ఇప్పటికీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఇతర క్లాసిక్స్ అయిన రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలోని -గోవిందా గోవిందా-, ప్రియదర్శన్ దర్శకత్వంలోని -నిర్ణయం- చిత్రాలను కూడా 4ఖ డిజిటల్ వర్షన్లో రీమాస్టరింగ్ చేసి థియేటర్లకు తీసుకురావడానికి తగిన బాటలు వేసినట్లవుతుంది.

## బిగ్ అప్డేట్ రాబోతుందా? 'జై హనుమాన్' కాస్టింగ్ పై హీట్ బజ్!



టాలీవుడ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న పౌరాణిక సూపర్హీరో మూవీ 'జై హనుమాన్' ఒకటి. బ్లాక్బస్టర్ 'హను-మాన్' చిత్రానికి సీక్వెల్గా వస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్లో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి హనుమంతుడిగా నటిస్తుండగా, యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా పట్టా లెక్కబోతోంది. ఈ మేరకు ఈ సినిమా కాస్టింగ్ గురించి ఇప్పుడు ఓ ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ సర్కిల్స్లో జోరుగా చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, సోషల్ మీడియాలోనూ, థియేటర్లలోనూ వరుస హిట్లతో దూసుకుపోతున్న ప్రముఖ నటి వామికా గబ్బి ఈ భారీ చిత్రంలో ఒక పవర్ఫుల్ పాత్రలో నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ఇటీవల కోలీవుడ్ హిట్ మూవీ 'డిసి'లో ఆమె చూపించిన నటనకు ప్రేక్షకుల నుంచి విశేషమైన ప్రశంసలు దక్కాయి. ఈ సక్సెస్ ఎంజాయ్ చేస్తున్న సమయంలోనే ఆమెకు 'జై హనుమాన్'లో ఆఫర్ వచ్చిందనే వార్త ఫ్యాన్స్లో భారీ ఎగ్జైట్మెంట్ను నింపుతోంది. మైత్రీ మూవీస్ భారీ ప్లానింగ్: ఈ పౌరాణిక విజువల్ వండర్ను ఎక్కడా తగ్గేదే లేదనేలా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అత్యంత భారీ బడ్జెట్తో నిర్మిస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కీరవాణి సంగీతం తోడైతే ఈ సినిమాలోని భక్తి, యాక్షన్ సన్నివేశాలు నెక్స్ట్ లెవెల్కి వెళ్లడం ఖాయమని క్రీడా, సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ప్రశాంత్ వర్మ విజన్, మైత్రీ ప్రొడక్షన్ వాల్యూస్ కలిసి ఈ సినిమాను పాన్ వరల్డ్ స్థాయిలో నిలబెట్టబోతున్నాయి. త్వరలోనే అఫీషియల్ అప్డేట్: ప్రస్తుతం వామికా గబ్బి చేరికపై ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ, చిత్ర యూనిట్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ రిషబ్ శెట్టి, తేజ సజ్జలతో పాటు వామికా కూడా ఈ ప్రాజెక్ట్లో భాగమైతే, సినిమా కాస్టింగ్ ప్రాముఖ్యత మరింత పెరుగుతుంది. ఇక ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోతున్న ఈ రెండో భాగంపై దేశవ్యాప్తంగా ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'హను-మాన్' సాధించిన సంచలన విజయం తర్వాత వస్తున్న 'జై హనుమాన్' పై అటు ట్రేడ్ వర్గాల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక రిషబ్ శెట్టి నాయకత్వంలో, కీరవాణి సంగీతంతో రాబోతున్న ఈ చిత్రంలోకి వామికా గబ్బి రాక నిజమైతే సినిమా రేంజ్ మరింత పెరుగుతుంది. త్వరలోనే మైత్రీ మూవీ మేకర్స్ ఈ కాస్టింగ్ బజ్ పై అధికారిక ప్రకటన ఇచ్చి అభిమానుల ఉత్కంఠకు తెరదించుతారని ఆశిద్దాం.



నుష్రత్ భరుచ్చా సొగసైన లేత గోధుమరంగు ఎత్నిక్ లుక్లో అద్భుతంగా కనిపించింది






GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Assam Flood Situation Remains Serious, More Rain in Forecast




Guwahati: The flood situation in Assam remained serious on Wednesday, with more than 1.12 lakh people affected across four districts amid the forecast of more rain in several areas already reeling under the deluge, officials said. Several rivers are flowing above their danger levels, posing a threat of flooding in new areas, an Assam State Disaster Management Authority (ASDMA) official said. The IMD's Guwahati centre has forecast thunderstorms, accompanied by lightning, and moderate to heavy rain in parts of Charaideo, Dibrugarh, Jorhat, Sivasagar and Tinsukia districts, she said.

The Dhansiri river at Numaligarh in Golaghat district continues to flow in a "severe flood situation", she said, advising people to stay away from the river amid a continuous rise in its water level. According to the ASDMA's daily flood bulletin, no fresh death was reported and the toll in this year's floods remained at 101. More than 1,12,700 people are currently affected by the floods in Golaghat, Jorhat, Nagaon and Sivasagar districts, the bulletin said. Golaghat is the worst-hit district, with over 65,000 people affected, followed by Sivasagar with nearly 20,000 and Nagaon with more than 16,000 people reeling under floodwaters. The Dhansiri at Numaligarh and the Kushiyara at Sribhumi are flowing above the danger levels, the ASDMA official said. The administration is operating 92 relief camps and relief distribution centres across five districts, providing assistance to 30,205 affected people, the authority said.

During the last 24 hours, the ASDMA distributed 420.32 quintals of rice, 74.72 quintals of dal, 22.42 quintals of salt and 2,058.95 litres of mustard oil among flood-affected people. At least 441 villages remain inundated, and 10,879.03 hectares of cropland have been damaged across the state, the authority said. Floodwaters have also damaged embankments, roads, bridges and other infrastructure in several districts. The flooding has affected 31,650 domestic animals and poultry across the state, according to the ASDMA.

## Child, Woman Killed, Six Injured In Fire At Mumbai Residential Building



A child and a woman were killed and six others injured after a fire broke out in a 12-storey residential building in Mumbai's Vile Parle area, civic officials said on Wednesday. The blaze erupted in two flats on the 11th floor of Shanta Bhavan building at around 10 pm on Tuesday. The fire spread to electrical wiring and installations, an AC unit and other household articles in an area of around 4,000 square feet in the two houses, the officials said.

Eight persons, including two fire personnel, were injured and rushed to two hospitals. A two-and-a-half-year-old child, identified as Abir, and a woman, Ankita (23), were declared brought dead at the Nanavati Hospital, a civic official said. Four other injured persons were also treated at the hospital, and two were later discharged. The condition of two others was reported to be stable. The two injured fire personnel -- Manoj Sonavane (30) and Shivam Dwivedi (29) -- were rushed to the nearby Cooper Hospital for treatment and were later discharged, officials said. Firefighters rushed to the spot after the incident, and the blaze was extinguished by 1 am on Wednesday, they said. The cause of the fire was under investigation, they added.

## Iran Forced Enemy to Request Negotiations

TEHRAN: Iranian Foreign Minister Seyyed Abbas Araghchi said Iran had proved itself to be a "tough and invincible power" during the recent war with the US and Israel, claiming that Tehran ultimately forced its opponents to seek negotiations. Speaking at a meeting on diplomacy and health at Iran's Ministry of Health, Araghchi praised the country's armed forces and civilians for their resistance during the conflict. He said Iran had surprised the world by resisting the US, Israel and their allies, adding that officials from other countries had described Iran's performance as a "miracle." On diplomacy, Araghchi said Iran had demonstrated its ability to defend its rights and claimed that the country had "won the war" as well as diplomacy, morality, honour and dignity. He credited the sacrifices of Iranian citizens and medical workers who continued providing services during the conflict.

His remarks came after US President Donald Trump said Washington had "100 per cent control" over the Strait of Hormuz and described the US naval presence there as an effective blockade. Trump also said Iran had sought reparations for damage caused by US actions, but warned that Washington would seek compensation from Tehran for damages allegedly caused by Iran over several decades.



## No Longer Waiting for Tomorrow



If you were to ask what universally connects us in today's world, most people would answer without hesitation: the internet. And while that holds true to an extent, there is another formidable force forging global connections and driving daily transformation: youth power. Look closely at the systems governing our world—political, commercial, military, and social—and you will find that the primary driving force propelling them forward is the youth of those nations. Our overarching global architecture rests upon their shoulders. At the core of this generation lies a relentless spirit to innovate, test boundaries, and refuse complacency, constantly forging new pathways. This restlessness is not instability; rather, it is the defining hallmark of a vibrant, living society. Consider a world stripped of its youth—what would remain? More than half the globe would grind to a sudden halt. Young people are far more than mere laborers, service providers, or gears locked within an institutional machine. They are the true catalysts of progress and the bedrock upon which nations stand. Even in commercial markets, this influence is unmistakable. When a mobile technology company launches a new device, its design and marketing strategies are explicitly tailored around the aspirations of the youth. Tragically, this extraordinary youth power is also leveraged on darker stages, as nations engaged in reckless conflicts deploy young lives to fight their wars. To honor this incredible driving force, International Youth Day is celebrated globally. This year, the United Nations' theme, "Different Contexts, Common Aspirations," underscores a crucial truth: while young people face vastly different challenges depending on where they live, they remain bound by shared dreams. These collective aspirations unite 1.2 billion youth across the globe into a single, global narrative. Today's youth demand dignity, equal opportunity, and the fundamental right to speak out for their rights and a secure future.

We recently witnessed this power firsthand in our own country through youth-led protests—seeing both their origins and their far-reaching impact. The movement in Delhi was spearheaded by a young leader named Abhijeet Dipke alongside a courageous cohort of young men and women. They reminded us that monumental change always requires someone brave enough to take the first step. When it comes to making bold moves, young people never step back—whether in India, Pakistan, or Sweden. In this century, we have seen existing regimes and entrenched systems transform when youth power unites. Around the world, remarkable young leaders rising from ordinary backgrounds are standing up for fundamental rights and a better human future, proving that the vanguard of tomorrow is already shaping today. Across the globe, a new generation is refusing to wait for the future to inherit the world. Unburdened by political inertia and emboldened by moral clarity, young activists are confronting authoritarian regimes, demanding climate justice, challenging political corruption, and standing up against systemic inequality. From local grassroots strikes to historic national uprisings, these young leaders are proving that age is no barrier to profound historical impact. Champions for Education and Democracy The fight for basic human rights often finds its strongest advocates in student leaders. In Pakistan, Malala Yousafzai became a global symbol of resistance after defying Taliban bans on female education and surviving an assassination attempt at just fifteen years old. Her fearless stance mobilized millions worldwide and led to her becoming the youngest-ever Nobel Peace Prize laureate. Thousands of miles away in Hong Kong, youth-led political movements have similarly shaken established powers. At fourteen, Joshua Wong co-founded Scholarism to successfully halt pro-Beijing educational reforms, later becoming a central figure alongside Nathan Law in the 2014 Umbrella Movement and the 2019 democracy protests. Law went on to become the youngest lawmaker elected to Hong Kong's Legislative Council at age twenty-three before being forced into exile, underscoring the high personal stakes involved in challenging authoritarian control. Youth activism has also proven capable of bringing down long-standing political regimes. In Sudan, twenty-two-year-old Ala'a Salah became the iconic face of the 2019 Sudanese Revolution after a video of her leading anti-government chants atop a car went viral, inspiring millions of young men and women to bring down a thirty-year dictatorship. More recently, in 2024, university student coordinators Nahid Islam and Asif Mahmud mobilized hundreds of thousands of students across Bangladesh to protest government job quotas, state violence, and deep-seated corruption. What began as a student movement quickly escalated into a widespread national revolution that ultimately forced Prime Minister Sheikh Hasina to step down and flee the country. A New Era of Digital Mobilization and Accountability Modern youth movements are increasingly utilizing decentralized digital networks to challenge systemic neglect. During Kenya's 2024 Anti-Finance Bill protests, Hanifa Adan and a leaderless coalition of Gen Z youth used social media platforms like X Space to organize nationwide demonstrations without traditional political party backing. By raising funds digitally and mobilizing tens of thousands of citizens against rising living costs and police violence, they successfully pressured President William Ruto to reject the contentious bill. In the United States, student survivors of the 2018 Marjory Stoneman Douglas High School shooting in Parkland, Florida—including Emma González and David Hogg—channeled national grief into systemic action. By organizing March for Our Lives, they led one of the largest youth-driven protests in American history, directly challenging powerful gun lobbies and demanding strict legislative reforms for public safety. In India, student accountability has also taken center stage in the realm of education. Activist Abhijeet Dipke mobilized hundreds of thousands of young people to protest against irregularities and paper leak scandals surrounding national entrance exams like NEET-UG. Demanding fair educational policies and accountability from top political leadership, the movement highlighted the growing refusal of young citizens to accept systemic compromise in their academic futures. Fighting for the Planet and Indigenous Rights The existential threat of climate change has mobilized some of the youngest activists on record. Indian climate activist Licypriya Kangujam began her journey at just six years old, holding solo protests outside the Indian Parliament to demand strict climate laws and air quality regulations. She has since taken her message to major international summits, challenging world leaders on environmental governance. Similarly, Mexican-American activist Xiye Bastida helped lead the Fridays for Future movement in New York City, rallying over thirty thousand high school students to highlight how climate inaction disproportionately affects marginalized and Indigenous communities. In Uganda, Vanessa Nakate launched a solo strike outside parliament to highlight how climate neglect severely impacts the African continent. She later established the Rise Up Movement to provide a dedicated platform for African youth voices on the global stage. Indigenous youth are likewise holding world leaders accountable for environmental destruction and human rights. Indigenous Canadian activist Autumn Peltier, belonging to the First Nation, began advocating for clean drinking water at age eight. By twelve, she confronted Canadian Prime Minister Justin Trudeau directly over federal pipeline policies and the lack of clean water access in First Nations communities, cementing her position as a vital global advocate for water protection and Indigenous rights. Together, these young leaders demonstrate that courage, connection, and conviction can dismantle systemic barriers, forcing world powers to listen to the voices of tomorrow, today. The world young people inherit in 2026 is defined by stark economic, environmental, and technological contrasts. Despite these vast geographic and socioeconomic divides, the core desires remain constant: quality education, decent work, mental well-being, and a seat at the decision-making table. "Young people are not just leaders of tomorrow; they are essential partners shaping our collective present. Recognizing our common aspirations is the first step toward building an equitable world." As the world celebrates International Youth Day 2026, the message is clear: while our backgrounds and contexts may vary, our collective future depends on amplifying youth voices everywhere.

## Colombians Dig Through Rubble as Quake Death Toll Surpasses 240

PEREIRA, Colombia: Rescuers, soldiers and volunteers searched through collapsed apartment blocks and office buildings Tuesday across western Colombia, racing to find survivors after the country's strongest earthquake in a century killed at least 241 people and left many more homeless. In Pereira and Cali, families slept in parks as aftershocks rattled damaged neighborhoods where entire blocks had been reduced to rubble. Emergency crews used cranes, dogs and heavy machinery to search ruined buildings while volunteers formed human chains to clear debris by hand, hoping to reach people still trapped beneath collapsed structures. The 7.4-magnitude quake injured more than 1,670 people, according to a tally by municipal authorities. It overwhelmed parts of the health system, turning the rescue effort into one of Colombia's largest disaster responses in years. "The house came down on top of us. I wasn't able to get out," said Beatriz Arcos, who was trapped with her husband and mother beneath their collapsed condominium. "It took about an hour to get us out." Arcos said she was hospitalized after a concrete block fell on her back. Her husband and mother were also injured. In Cali, residents armed with picks, shovels and their bare hands joined firefighters in digging through collapsed buildings.



# ఏడు జిల్లాల నుంచి దాదాపు 600 మంది బాలికలు ఈ క్రీడా పోటీలకు సన్నద్ధం



కాకినాడ, ఆగస్టు 12(జీఎస్ బి వార్త) ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (సాప్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అమరావతి ఛాంపియన్‌షిప్--2026" పోటీలు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (ఖూూా) మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏడు జిల్లాల నుంచి దాదాపు 600 మంది బాలికలు ఈ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. అండర్--17, అండర్--23 విభాగాల్లో మొత్తం 12 రకాల క్రీడల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏమ్మెల్సీ కర్రి పద్మశ్రీ యువ క్రీడాకారిణులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగి క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యాన్ని పెంపొందిస్తాయని ఆమె అన్నారు. పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రీడా స్ఫూర్తితో పోటీపడి కుటుంబంతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకురావాలని బాలికలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సత్య, ఖూూా సతీష్ కుమార్, సెట్రాజ్ సీఈఓ , ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి రాజ్, సుధారాణి తదితర అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. యువ క్రీడాకారిణుల్లోని ప్రతిభను వెలికితీసి, ఉన్నత స్థాయి క్రీడా పోటీలకు వారిని తీర్చిదిద్దేందుకు ఈ ఛాంపియన్‌షిప్ ఒక చక్కని వేదికగా నిలుస్తోందన్నారు.

# పర్యావరణ పరి రక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి



పెద్దాపురం, ఆగస్టు 12, జి ఎస్ బి వార్త : పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంచే లక్ష్యంగా పెద్దాపురం పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణాల్లో పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించి, పెంచేలా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# రైతులకు వరి పంట సాగు నిమిత్తం తక్షణమే నీరు విడుదల చేయాలి

## జడ్పీ స్థాయీ సంఘ సమావేశశీ లో సభ్యులు డిమాండ్



కాకినాడ, ఆగస్టు 12:(జీఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించబడ్డాయి. జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన 1, 2, 4 మరియు 7వ స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. అలాగే వైస్ చైర్ పర్సన్, చైర్మన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన 3వ స్థాయీ సంఘ సమావేశం, మేరుగు పద్మలత అధ్యక్షతన 6వ స్థాయీ సంఘ సమావేశం, మరియు రొంగల పద్మావతి అధ్యక్షతన 5వ స్థాయీ సంఘ సమావేశం వేర్వేరుగా నిర్వహించారు . ఈ సమావేశాలకు ఆయా స్థాయీ సంఘాల సభ్యులైన జెడ్పిటిసి సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, ప్రజాప్రతినిధులు, నాలుగు జిల్లాల వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై, అజెండాలోని ముఖ్యాంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. మొదటగా, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ అభివృద్ధి పథకాల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల శాఖ, ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, జాతీయ ఉపాధి హామీ పథకం, గృహనిర్మాణం (హౌసింగ్), విద్యుత్ రంగాలకు సంబంధించి ఇప్పటివరకు సాధించిన ప్రగతిని, 2026-27 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలను సంబంధిత అధికారులతో కూలంకషంగా చర్చించారు.

**సభ్యుల ద్వారా ప్రధాన సమస్యల ప్రస్తావన - అధికారుల వివరణ:** సాగునీరు మరియు వ్యవసాయం: 3వ స్థాయీ సంఘ చైర్మన్ బుర్రా అనుబాబు మరియు గొల్లప్రోలు జెడ్పిటిసి సభ్యులు మాట్లాడుతూ, రైతులకు వరి పంట సాగు నిమిత్తం తక్షణమే నీరు విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. దీనిపై స్పందించిన అధికారులు వారం రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖాధికారులు పంటల సాగుపై సభ్యులకు అవగాహన కల్పించడంతో పాటు, పంటల ద్వారా ప్రభుత్వపరంగా అందే ఇన్సూరెన్స్ వివరాలను వివరించారు. వైద్యం, మౌలిక వసతులు: 6వ స్థాయీ సంఘ చైర్మన్ మేరుగు పద్మలత తొండంగి మండలంలో రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయాలలో రక్తం ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జెడ్పిటిసి సభ్యుల విజ్ఞప్తులు: జగ్గంపేట, రాజోలు, మామిడికుదురు, రౌతులపూడి, గంగవరం ఏజెన్సీ మరియు మారేడుమిల్లి జెడ్పిటిసి సభ్యులు స్పందిస్తూ... ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని, రాజోలు మండలం చేన్నడం గ్రామంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనం నిర్మించాలని కోరారు. కాట్రేనికోన జెడ్పిటిసి సభ్యులు తమ మండలంలోని కొన్ని గ్రామాల్లో పంట కాలువల పూడికతీత పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో భాగంగా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖాధికారి, సాంఘిక సంక్షేమ శాఖాధికారి, ఇతర శాఖల అధికారులు తమ పరిధిలోని ప్రగతి నివేదికలను, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను సభకు వివరించారు. అనంతరం జెడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు మీడియాతో మాట్లాడుతూ, ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ప్రజల నుంచి వ్యక్తమవుతున్న సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో డి. శ్రీలలిత, వివిధ జిల్లాల శాఖాధికారులు, జెడ్పీ పరిపాలనాధికారులు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహాలు, ఇతర జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అర్ధ సంవత్సర పోలీస్ సమీక్ష లో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా





అమలాపురం (జీఎస్ బి వార్త) : డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా, ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో హాఫ్-ఇయర్లీ క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నకు లిముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశం లో ఏలూరు రేంజ్ ఐ జి , జి . వి . జి . అశోక్ కుమార్ జూమ్ ద్వారా పాల్గొన్ని సూచనలు ఇచ్చారు. డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు అని అలాగే జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహాలు, ఇతర జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసే స్థలాన్ని గుర్తించి సంబంధించిన శాఖల అధికారులు సమన్వయంతో తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న గ్రామల లోని వివాదాస్పదమైన స్మశాన వాటిక స్థల విషయంలో రెవిన్యూ అధికారులు వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు. ట్రాన్స్ పోర్ట్ శాఖ అధికారులు అధిక సంఖ్య లో ప్రజలకు పాఠశాలలు కళాశాల లో అవగాహన సదస్సు లను నిర్వహించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రాసిక్యూషన్, రెవెన్యూ, మెడికల్, ట్రాన్స్‌పోర్ట్, ఎస్సీ ఒ బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్, ఎండోమెంట్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన ఉమ్మడి సమస్యలు, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు మరియు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ అధికారులకు సూచించారు. అనంతరం ఎస్.డి.పి.ఓలు, సి.ఐలు, ఎస్.ఐలతో జిల్లాలోని నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, నేరస్తుల కదలికలు, శాంతిభద్రతలు మరియు సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలోని ముఖ్య అంశాలు నేరాల సమీక్ష:

CCTNS (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ - సిస్టమ్స్ ) ద్వారా లభ్యమయ్యే డేటా ఆధారంగా జిల్లాలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా, మూడేళ్లకు పైబడి పెండింగ్‌లో ఉన్న యూ ఐ కేసులను ప్రత్యేకంగా పరిశీలించి, దర్యాప్తును వేగవంతం చేసి చట్టపరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యత, ఆధారాల సేకరణ మరియు కోర్టు విచారణలో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

పెండింగ్ కేసులు - కోర్టు కేసులపై దృష్టి: పెండింగ్ దర్యాప్తులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో సమర్థవంతమైన ఫాలోఅప్ నిర్వహించాలని ఆదేశించారు. దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులతో సమన్వయం చేసుకొని సాక్షుల హాజరు, చార్జ్‌షీట్ల దాఖలు, కేసుల త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

సాంకేతిక పరిజ్ఞానం వినియోగం: పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. డ్రోన్ టెక్నాలజీ, 112 అత్యవసర సేవలు, ఈ చలాన, WhatsApp Governance, e-Sakshya, CEIR MedLeaPR వంటి సాంకేతిక వేదికలను సమర్థవంతంగా ఉపయోగించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

శాంతి భద్రతలు ఒ ముందస్తు నిఘా: రాబోయే రోజుల్లో నిర్వహించనున్న జాతరలు, పండుగలు మరియు ఇతర ప్రజా కార్యక్రమాల దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా సోషల్ మీడియాపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ప్రజల మధ్య విద్వేషాలు లేదా ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, ప్రచారాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. కుల, మత పరమైన సమస్యలు తలెత్తకుండా సంబంధిత ప్రాంతాల్లో సామరస్య కమిటీల (సామరస్య కమిటీస్ ) ద్వారా ప్రజలతో సమన్వయం పెంచి శాంతి, సౌహార్ద వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు.

రాత్రి గస్తీ - కమ్యూనిటీ పోలీసింగ్: రాత్రి వేళల్లో నైట్ హాల్ట్స్, పోలీస్ పెట్రోలింగ్ మరింత పెంచాలని, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను తెలుసుకొని, ఫిర్యాదులపై సత్వర స్పందన అందించాలని సూచించారు.

నేరస్తుల నియంత్రణ: రౌడీ షీటర్లు, పాత నేరస్తులు మరియు ఇతర నేరప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. పెండింగ్ వారెంట్లను అమలు చేయడం, పరారీలో ఉన్న నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం వంటి చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట బైండోవర్ చర్యలు చేపట్టి నేరాల పునరావృతిని అరికట్టాలని సూచించారు.

మహిళలు, పిల్లల భద్రత: మహిళలు మరియు బాలలపై జరిగే నేరాల విషయంలో సున్నితంగా వ్యవహరించి, ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పోక్సో, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన సహాయం అందిస్తూ చట్టపరమైన చర్యలను సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు.

రోడ్డు భద్రత: రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

లోక్ అదాలత్: 12-09-2026న జరగనున్న లోక్ అదాలత్ను దృష్టిలో ఉంచుకొని, పరిష్కరించదగిన కేసులను గుర్తించి సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకోవాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించి వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత మరియు నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా, ఐ.పి.ఎస్. తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి వదంతులు లేదా రెచ్చగొట్టే ప్రచారాలను నమ్మకుండా, సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేసి శాంతియుత వాతావరణం కొనసాగించడంలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ రివ్యూ సమావేశం లో పాల్గొన్న అధికారులు:. వి. సుబ్బా రావు డి ఆర్ ఓ ,ఆర్ టీ ఓ వి. శ్రీనివాస రావు,,శ్రీమతి పి వి ఎన్ జయ లక్ష్మీ, డీడీపీవో , ఏ వి వి ఎస్ ప్రసాద్, పీపీ-ఇూఖజీ కోర్ట్, అమలాపురం,శ్రీ జి. అన్నవరం, డి ఈ ఈ , ఏపీ ఈ పి డి సి ఎల్ వి. సత్యనారాయణ, ఏసీ ఎండోమెంట్స్ , జగప్రిత్ సింగ్, సీజీఎం , ఓ ఎన్ జి సి కె వి కె రాజు, సీజీఎం , ఓ ఎన్ జి సి , రాజమండ్రి , మహేంద్ర కుమార్, ఎస్ ఈ , ఓ ఎన్ జి సి , ఎమ్ బోయరాజు, సూపరడెంట్ , సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ , బి. రామతులసి, ఏపీపీ , రామచంద్రపురం,జి. ధర్మ తేజ, జె యూనియర్ అసిస్టెంట్ ., బీసీ వెల్ఫేర్ , కె.సునీల్ కుమార్, అసిస్టెంట్ .సెషన్స్ కోర్టు , రామచద్రపురం , కె. రవి తేజ, ఎస్ ఐ ఎక్సైజ్ ,శ్రీ ఎంవీవి ఎస్ ప్రసాద్, అడిసినల్ .పీపీ , అసిస్టెంట్ . సెషన్స్ కోర్టు , కొత్తపేట, ఏ. శ్రీనివాస్,అడిసినల్ .పీపీ , అసిస్టెంట్ . సెషన్స్ కోర్టు , రాజోలు, డి. నాగరాజు,-ఇూూా, జీఖీజవీ, ముమ్మిడివరం,కుమారి ఎమ్ రోజ్ గిఫ్టీ ఫ్లోరెన్స్,-ఇూూా, జీఖీజవీ, అమలాపురం మరియు అమలాపురం డీఎస్పీ టీ.ఆర్.యస్.కె ప్రసాద్ ,కొత్తపేట డిఎస్పి యస్.మురళీ మోహన్ , రామచంద్రపురం డిఎస్పి శ్రీ శేషు (ఏ ఆర్) శ్రీ సుబ్బరాజు , జిల్లా లోని అందరు సీఐలు మరియు యస్ఐలు పాల్గొన్నారు.

# పీఎంపీల సేవలు అభినందనీయం



అనపర్తి ఆగస్టు 12( జి ఎస్ బి వార్త ) : గ్రామాల్లో ప్రజలకు ఏ అనారోగ్యం వచ్చిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే పీఎంపీ ల సేవలు అభినందనీయమని రమాదేవి హాస్పిటల్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ మీసాల రమాదేవి అన్నారు. బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ఒప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని మండలాలు, రాజానగరం,రాయవరం మండలాల అధ్వర్యంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక సూర్య డీలక్స్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డాక్టర్ మీసాల రమాదేవి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలు వ్యాధుల పట్ల అవగాహనతో సేవలందించాలని సూచించారు. పీఎంపీలకు అధునాతన శస్త్రచికిత్స లపై,లాప్రోస్కోపిక్ సర్జరీల గురించి అవగాహన కల్పించారు.డాక్టర్ జె సుభాష్ చక్రవర్తి మాట్లాడుతూ వర్షాకాలంలో పిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లలకు వ్యాక్సిన్స్ వేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. డాక్టర్ కిషోర్ నాయక్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పీఎంపీలు చేయు ప్రాథమిక చికిత్స ల గురించి, సీజనల్ ఫీవర్స్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పి దేవానందం,జిల్లా కోశాధికారి పి చిన్ని,కాకినాడ జిల్లా అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ మూర్తి, కార్యదర్శి ఎమ్డీ తానీషా,కోశాధికారి కే శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోన సత్యనారాయణ,సూరంపూడి వీరభద్రరావు,మండల కార్యదర్శి డి సాయి రామారెడ్డి,కోశాధికారి డీఎమ్ వెంకటపతి రాజు,రాయవరం ఎంపీపీ ఎస్వీ రమణ,సీహెచ్ ఏడుకొండలు,,బుడ్డిగ అప్పారావు, కాపా సత్యనారాయణ,ఆరుగొల్లి నాగేశ్వరరావు,ఎస్కె బాబ్జీ,రేవు రాంబాబు, ఆర్ వినాయకకుమార్,ఎన్ వెంకటరమణ,శివకృష్ణ,చింతా జగదీష్,జి సురేష్ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ఓం శాంతి వ్యసన విముక్తి ప్రతిజ్ఞ ..



కోరుకొండ ఆగస్టు 12 (జి ఎస్ బి వార్త) : భారత గవర్నమెంటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించాలని 2 తారీఖున ప్రారంభోత్సవం చేసిన కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ఈరోజు కోరుకొండలో ఈ వ్యసన విముక్త భారత్ అభియాన్ అనేటువంటి కార్యక్రమాన్ని అనేక స్కూల్స్ మరియు కాలేజీల్లో నిర్వహించారు. ఈ నెల 20వ తారీకు లోపల మొత్తం భారతదేశంలో 10 కోట్ల మందితో ఈ వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించే మహా యజ్ఞాన్ని బ్రహ్మకుమారిస్ నిర్వహిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ అనిచోట్లకి వెళ్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం గురించి దురాలవాట్లు ఈ వ్యసనాల నుండి దూరంగా ఉండడానికి వాటి వల్ల కలిగేటటువంటి దుష్పరిణామాలు వీటన్నిటి గురించి అవగాహన కలిగిస్తున్నారు. మరియు అందరితో ప్రతిజ్ఞ చేయిస్తున్నారు దానితోపాటు మానసికంగా ప్రశాంతంగా ఉండడానికి మెడిటేషన్ కూడా చేయిస్తున్నారు.ఈ రోజు 5000 మందితో ఈప్రతిజ్ఞ చేయించారు.ఇందులో బ్రహ్మకుమారి పార్వతి వరలక్ష్మి రాజు మరియు స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ఘటనపై కాకినాడలో కొవ్వొత్తుల ర్యాలీ

## డాక్టర్ ప్రియాంకకు చేయూత మహిళా విభాగం కన్నీటి నివాళి




కాకినాడ సిటీ ఆగస్టు 12 జి ఎస్ బి వార్త : రాజమండ్రి ప్రసాద్ మాల్ వద్ద మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ఢీకొట్టిన ప్రమాదంలో జీఎస్ఎల్ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ ప్రియాంక మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని 'చేయూత' ట్రస్ట్ అధినేత రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ సంఘటనను నిరసిస్తూ, మృతురాలికి అశ్రునివాళులు అర్పించేందుకు కాకినాడలో 'చేయూత' స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చేయూత రవి మాట్లాడుతూ... ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఒక వైద్య విద్యార్థినిని ఇలాంటి ప్రమాదంలో కోల్పోవడం ఆమె కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా తీరని లోటన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. మద్యం సేవించి వాహనాలు తోలే వారిపై, అలాగే మాల్స్‌లోకి మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించిన యాజమాన్యాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లలు సమాజంలో ఎలా ప్రవర్తించాలో నేర్పించడంలో తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని సూచించారు. ఈ శాంతి ర్యాలీలో చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో పాటు గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ, ఊపిరి ఫౌండేషన్, మిత్ర బృందం, దేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మహిళా విభాగం అధ్యక్షురాలు తేజస్వి, అసోసియేషన్ అధ్యక్షురాలు రాందేవ్ సుందరి, ఆర్గనైజేషన్ సెక్రటరీ మంజుల, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కొమ్మను తాతారావు తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ఘనంగా మదుగులమ్మ అమ్మవారి జాతర



సామర్లకోట, ఆగస్టు 12, జి ఎస్ బి వార్త : శ్రీ కుమార రామ భీమేశ్వర స్వామి ఆర్చ్ సమీపంలో ఉన్న సామర్లకోట గ్రామ దేవత శ్రీ మదుగులమ్మ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం మధ్యాహ్నం ఆషాఢ మాసం సందర్భంగా జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ జాతర ఉత్సవాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. దీనికి ముందు ఎమ్మెల్యే, తెదేపా నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ రకాల నృత్యాలు, తీన్మార్, కోయ డాన్స్, తాళ మేళాలతో సామర్లకోట పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవం కొనసాగించారు. ఈ వేడుకల్లో తెదేపా నాయకులు కంటే జగదీష్, బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, జనసేన నాయకులు సరోజ వాసు, ఆలయ కమిటీ నాయకులు, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఈఓ నల్లం సూర్య చక్రధరరావును ఘనంగా సత్కరించిన సిబ్బంది

అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 12. అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావును యావన్మంది దేవస్థానం అధికారులు, సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించారు. ఓ ఛానల్ వారి ప్రతిష్టాత్మక అవార్డుకు ఆయన ఎంపికై, అవార్డు అందుకున్న శుభ సందర్భంగా దేవస్థానం సిబ్బంది, వేధ పండితులు, అర్చకులు, వ్రతపురోహితులు, తదితరులు ఈఓ చక్రధరరావును సత్యదేవుని దుస్సాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, దేవాదాయ శాఖకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేవాదాయ శాఖలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించి, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,ఆలయాలకు విచ్చేసే సాధారణ భక్తులకు సైతం విఐపి సౌకర్యాలు కల్పిస్తూ, మరోవైపు ఉద్యోగుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసే గొప్ప వ్యక్తిత్వం కలిగిన ఆఫీసర్ గా ఖ్యాతి గడించారని పలువురు దేవస్థానం ఏఈఓలు, సూపరింటెండెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈఓ నల్లం సూర్య చక్రధరరావును కొనియాడారు.



# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## శ్రీ సంహిత కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



రావులపాలెం,ఆగస్టు 12, జి ఎస్ బి వార్త. విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి పూర్తిగా దూరంగా ఉండాలని బ్రహ్మకుమారీస్ భవాని లలిత విజయలు సూచించారు స్థానిక శ్రీ సంహిత జూనియర్ ఉ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వాటి ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాళ్లు ఎన్ నాగబాబు ఎన్ జయరాజ్ జి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ భవాని లలిత విజయలు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం విద్యాభ్యాసం భవిష్యత్తు లక్ష్యాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని క్రీడలు విద్య సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# జగ్గంపేట పట్టణానికి పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

## తాళ్లూరు లిఫ్ట్ పనులు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలి

## - ఒమ్మి బిందుమాధవి రఘురామ్



జగ్గంపేట: ఆగస్టు 12 లి జిఎస్బి వార్త కాకినాడలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో జగ్గంపేట జడ్పీటీసీ లిఒమ్మి బిందుమాధవి రఘురామ్‌లి పాల్గొని జగ్గంపేట ప్రాంతానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను జిల్లా పరిషత్ మరియు సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా లిజగ్గంపేట పట్టణంలో పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతనులి ఆమె ప్రధానంగా ప్రస్తావించారు. గతంలో జగ్గంపేటలో ఉన్న లిసీహెచ్‌సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)ను నూతన భవనం నిర్మాణం అనంతరం గండేపల్లి మండల పరిధిలోకి మార్చడం వల్ల జగ్గంపేట పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య సేవలకు దూరమయ్యారనిలి ఆమె అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల తరఫున ఒక వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం చిన్నపాటి అనారోగ్య సమస్యలకు సైతం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు మరియు పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వివరించారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని లిజగ్గంపేట పట్టణంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయడం అత్యవసరమనిలి ఆమె కోరారు. అదేవిధంగా లినూతన సీహెచ్‌సీ వద్ద జాతీయ రహదారిపై సరైన ప్రవేశం, నిష్క్రమణ మార్గాన్ని ఏర్పాటు చేయాలనిలి ఆమె అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. హై వే ఓపెన్ లేకపోవడం వలన రాంగ్ రూట్‌లో ప్రయాణించాల్సి వస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనిలి, ఇప్పటికే వాహనదారులు, రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల నూతన సీహెచ్‌సీకి వచ్చే రోగులు, అంబులెన్సులు, వాహనదారులకు సురక్షితమైన రాకపోకలు ఉండేలా లిజాతీయ రహదారిపై నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక ఓపెనింగ్ ఏర్పాటు చేయాలనిలి ఆమె కోరారు. ప్రజల భద్రతకు సంబంధించిన ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. అలాగే లితాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నత్తనడకన సాగుతున్న విషయాన్నిలి సమావేశంలో ఆమె ప్రస్తావించారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులను ఆరా తీసి, పనులు ఆలస్యం కావడానికి గల కారణాలను పరిశీలించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. తాళ్లూరు లిఫ్ట్ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల రైతులకు, జగ్గంపేట మండలంలో పలు గ్రామాలకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి వ్యవసాయానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. లిరైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలనిలి జిల్లా అధికారులను కోరారు. జగ్గంపేట ప్రాంత ప్రజల లివైద్యం, రహదారి భద్రత, సాగునీటి సమస్యల పరిష్కారానికిలి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని లిజడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్‌లి విజ్ఞప్తి చేశారు.

# కాకినాడలో 'ఇంటెన్సిఫైడ్ ఐ.ఈ.సి. క్యాంపెయిన్'

## (ఐ.ఐ.హెచ్.సి.) విస్తృత జిల్లా వైద్య అధికారి అనిత ప్రారంభించారు



కాకినాడ సిటీ ఆగస్టు 12 జి ఎస్ బి వార్త : అంతర్జాతీయ యువజన దినోత్సవం--2026 సందర్భంగా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సూచనలతో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని బుధవారం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రారంభించారు. జిల్లా డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్.ఐ.వి./ఎయిడ్స్ (దిశా) ఆధ్వర్యంలో రూపొందించిన ఐ.ఈ.సి. పోస్టర్లు, కరపత్రాలు మరియు 'ఆరోగ్య దీపిక' ప్రచురణలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. కె. అనిత, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ ఉ టిబి శాఖాధికారి డా. ఎస్. చలమయ్య కలసి ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్ నివారణపై ప్రజా అవగాహన పెంపొందించేందుకు బహుముఖ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.?జిల్లాలోని రద్దీ ప్రాంతాలు మరియు 22 ఎంపిక చేసిన గ్రామాలలో ప్రజలను చైతన్యపరచేందుకు 22 కళాజాతా కార్యక్రమాలను నిర్వహిస్తారు. జిల్లావ్యాప్తంగా 15 రోజుల పాటు ఎల్.ఈ.డి. ప్రచార రథం ద్వారా వీడియో ప్రదర్శనలు ఇస్తూ అవగాహన కల్పిస్తారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేస్తారు. విద్యార్థులు తమ ప్రమాదభరిత స్థితిని స్వయంగా అంచనా వేసుకునేలా¬= కోడ్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు. జిల్లాలో 9,000 ఇళ్లను నేరుగా సందర్శించి ప్రజలకు కరపత్రాలు అందజేసి అవగాహన కల్పిస్తారు. జిల్లా స్థాయిలో ర్యాలీలతో పాటు మార్కెట్ ఏరియాలు, షాపింగ్ మాల్స్ వ్యాప్తంగా కరపత్రాల పంపిణీ జరుగుతుంది. హెచ్.ఐ.వి. అనుమానం ఉన్నవారు లేదా పరీక్షలుచేయించుకోవాలనుకునే వారికి సులభ సమాచారం కోసం 1097 టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డా. కె. మహేష్, సి.ఎస్.ఒ. డా. జి. రామానాయుడు, షేర్ ఇండియా ఎస్.పి.ఒ. ఎస్. చంద్రమౌళి, నాకో ప్రతినిధి పి. మహాలక్ష్మి, భీమాభాయి మహిళా మండలి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐ.సి.టి.సి., ఎ.ఆర్.టి., టి.బి. మరియు 'దిశా' విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీ కుబేర సుదర్శన హోమం కార్యక్రమానికి కంబాల రూ.లక్ష విరాళం....

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అమావాస్య రోజు 1008 మంది మహిళలతో నిర్వహించే శ్రీ రుద్ర ఏకాదశి పూర్వక సహస్ర ఘటాభిషేకం, లక్ష్మీ కుబేర సుదర్శన హోమం కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు లక్ష రూపాయలు విరాళం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఓకచర్ల కృష, ఏవి. రమణ, నందూరి సుబ్బారావు పెద్దిరెడ్డ శ్రీనివాస్, మధుల నాగేశ్వరావు, చెక్క వెంకటేశ్వరావు, ఎస్.ఎన్ రాజు లు సీతానగరం గ్రామంలోని బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమంలో ఉన్న కంబాల శ్రీనివాసరావు గారి వద్దకు వచ్చి, సహస్ర ఘటాభిషేకం, లక్ష్మీ కుబేర సుదర్శన హోమనికి సహకారం అందించాలని కోరారు స్పందించిన కంబాల శ్రీనివాసరావు గారు రూ. లక్ష విరాళం చెక్కును కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు..

# ఎయిడ్ పై అపోహాలు వద్దు

## హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన



అమలాపురం,ఆగస్టు 12,(జిఎస్ బి వార్త) : ఎయిడ్స్ పై అపోహాలు నమ్మవద్దని జిల్లా డిస్ట్రిక్ట్ లెప్రసీ, ఎయిడ్స్ అధికారి డా. ఎం. రామాంజనేయులు తెలిపారు. బుధవారం అమలాపురం స్థానిక ఏరియా ఆసుపత్రి నందు ఆర్ఎంఒ డా. అనూష, మెడికల్ ఆఫీసర్ డా. చంద్రశేఖర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎ. వీరబాబుతో కలిసి అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (చీూజూ) మార్గదర్శకాలు, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవీ/ఎయిడ్స్ (దిశా)ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే ఐఈసీ పోస్టర్లు, కరపత్రాలు, ఆరోగ్య దీపికలు ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా అధిక సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగించే రద్దీ ప్రాంతాల్లో 32 కళాజాత కార్యక్రమాల ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి నివారణ, పరీక్షలు, చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. 25 గ్రామాల్లో ప్రత్యేక ప్రచారం జిల్లాలో ఎంపిక చేసిన 25 గ్రామాల్లో మార్కెట్ ప్రాంతాలు, షాపింగ్ మాల్స్, ఇతర ప్రజా సమూహ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఐఈసీ కరపత్రాలను పంపిణీ చేయనున్నారు. ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన అపోహలు, అనుమానాలను తొలగించి, వాస్తవ సమాచారాన్ని అందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలల వరకు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, పరీక్షలు, చికిత్సపై సరైన అవగాహన కల్పించి యువత ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన జాగ్రత్తలను తెలియజేయనున్నారు. జిల్లా స్థాయిలో అవగాహన ర్యాలీలు నిర్వహించడంతో పాటు 14,000 ఇళ్లను సందర్శించి ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటింటికీ ఐఈసీ కరపత్రాలను అందజేసి, వ్యాధికి సంబంధించిన అపోహలను తొలగించేందుకు అవసరమైన సమాచారాన్ని అందించనున్నారు. హెచ్ఐవీకి సంబంధించి ఎవరికైనా అనుమానం లేదా సందేహం ఉంటే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలని డా. రామాంజనేయులు, ఆర్ఎంఓ డా. అనూష సూచించారు. హెచ్ఐవీ పరీక్షలు, చికిత్స, కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య సంస్థలను వినియోగించుకోవాలని తెలిపారు. హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన మరింత సమాచారాన్ని పొందేందుకు కరపత్రాలపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ద్వారా స్కాన్ చేసి అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని అధికారులు తెలిపారు. అదేవిధంగా హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన సందేహాలు, సమాచారం కోసం 1097 టోల్‌ఫ్రీ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. చంద్రశేఖర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎ. వీరబాబు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ ఎ. బుజ్జిబాబు, దిశా ప్రోగ్రాం మేనేజర్ జి. శ్రీనివాస్, జేకేడబ్ల్యూఎస్, లింక్ వర్కర్స్, సీఎస్‌సీఎస్ సిబ్బంది, ఐసీటీసీ, ఏఆర్టీ, డీఎస్ఆర్సీ, టీబీ సిబ్బంది, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్న 'జెసి సాట్' స్కాలర్‌షిప్ - ఆటిట్యూడ్ టెస్ట్



కాకినాడ సిటీ, ఆగస్టు 12 జి ఎస్ బి వార్త : జెసీఐ (జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్) ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహించిన నేషనల్ టాలెంట్ టెస్ట్ కాకినాడలో ఘనంగా జరిగింది. స్థానిక గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్, పరదేశంపేట మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు జెసిఐ కాకినాడ 'ఆదర్శ డైమండ్స్' ఆధ్వర్యంలో ఈ 'జెసి సాట్' స్కాలర్‌షిప్ మరియు ఆటిట్యూడ్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిఐ కాకినాడ ఆదర్శ డైమండ్స్ ప్రెసిడెంట్ కడలి లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ... విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలను ప్రోత్సహించేందుకు ఇటువంటి జాతీయ స్థాయి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇటువంటి సదవకాశాన్ని కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కడలి లక్ష్మీ సౌజన్య, ప్రాజెక్ట్ చైర్మన్‌గా కర్రి రాజా భాస్కర్ రెడ్డి, గొలుగూరి దుర్గాప్రసాద్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కొవ్వూరు సాయిబాబా రెడ్డిల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహణకు పూర్తి సహకారం అందించిన గాంధీనగర్ మున్సిపల్ స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ రాజు, పరదేశంపేట మున్సిపల్ బాయ్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ ఎన్.ఎస్.ఎస్.ఎస్.వెంకటేశ్వరరావులకు జెసిఐ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ యువ దినోత్సవం మరియు జాతీయ గ్రంథాలయాధికారి దినోత్సవం

**రాజమహేంద్రవరం, ఆగస్టు 12 :** రాజమహేంద్రవరం ఆదిత్య బిజినెస్ స్కూల్లో బీబీఏ మరియు ఎంబీఏ విద్యార్థులకు ఈరోజు అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని మరియు జాతీయ గ్రంథాలయాధికారి దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్, పోస్టర్ మేకింగ్, ఎలక్యూషన్, ఎస్సే రైటింగ్ మరియు వెబ్సైట్ డిజైనింగ్ మీద పోటీలను నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్ మరియు జ్ఞాపికను అందజేశామని కళాశాల ప్రిన్సిపాల్ డి రామకృష్ణ తెలియజేశారు. విజేతలను కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్ సుగుణ రెడ్డి అభినందించారు. కార్యక్రమ తదనంతరం గ్రంథాలయ అధికారి కే రవికుమార్ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ పోటీల వల్ల తాము నూతన విషయాలను తెలుసుకున్నామని, ఇటువంటి ప్రముఖ దినాలను పోటీలతో నిర్వహించడం ఎంతో అభినందనీయమని కళాశాల డైరెక్టర్ శ్రీ ఎస్పీ గంగిరెడ్డి తెలియజేశారు.

# ఆయుష్ వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలి.



అమలాపురం, ఆగస్టు12(జిఎస్ బి వార్త) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆయుష్ వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు బుధవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, వైద్యశాలలు మరియు డిస్పెన్సరీల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆయుష్ వైద్యశాలలో ఎటువంటి సమస్యలపై పేషెంట్లు వస్తున్నారని, ఏ విధమైన వ్యాధులపై చికిత్స పొందుతున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం ఆయుష్ శాఖ వారు జిల్లాలో వైద్య సేవలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆయుష్ శాఖ ద్వారా యోగ కార్యక్రమాలు దగ్గర్లో ఉన్న స్కూలు కాలేజీలు నిర్వహించే విధంగా అధికారులు సత్వరమైన చర్యలు చేపట్టాలన్నారు. పాసర్లపూడి డిస్పెన్సరీ వైద్యశాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయుష్ వైద్యశాలలు, డిస్పెన్సరీలలో అందుతున్న ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు ఆయుష్ వైద్య సేవలను ప్రజలు మరింతగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు, వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయుష్ వైద్యశాలలు, డిస్పెన్సరీలలో అవసరమైన మందుల లభ్యత, సరఫరా, నిల్వల పరిస్థితిని కలెక్టర్ సమీక్షించారు. ప్రజలకు అవసరమైన మందులు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పి.హెచ్.సి వైద్యులతో ఆయుష్ శాఖ సమన్వయం చేసుకొని వైద్య సేవలపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు

అంబాజీపేట, ఆలమూరు ఆయుష్ డిస్పెన్సరీ భవనాలు, ప్రతిపాదిత భవనాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, అవసరమైన మౌలిక సదుపాయాలతో భవనాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయుష్ డిస్పెన్సరీలలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఇతర సిబ్బందికి సంబంధించిన ఖాళీ పోస్టుల వివరాలను సమీక్షించారు. సిబ్బంది కొరత కారణంగా వైద్య సేవలకు అంతరాయం కలగకుండా, అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు ఖాళీల భర్తీకి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆయుష్ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయుష్ వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయుష్ వైద్య శాఖ అధికారి శ్యాంసుందర్, ఏపీ ఎంఎస్ఐ డి సి ఏ.ఈ ప్రవీణ్ ఎన్.సిసి కాంట్రాక్టర్ బ్రహ్మాజీ, హోమియోపతి వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఛాంపియన్‌షిప్-2026 జిల్లాస్థాయి పోటీలు ఘనంగా నిర్వహణ

## జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, ఆగస్టు 12 :** అమరావతి ఛాంపియన్‌షిప్-2026లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా స్థాయి క్రీడా పోటీలు మరియు రాష్ట్రస్థాయి పోటీల కోసం క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం బుధవారం రాజమహేంద్రవరం నగరంలోని వివిధ క్రీడా వేదికలలో ఘనంగా నిర్వహించబడింది. స్థానిక ఆర్ట్స్ కళాశాల, ఫిట్ టు ఫ్యాట్ జిమ్, మోడల్ కాలనీ పార్క్, ఆర్ఎంసి ఇండోర్ హాల్, ఎస్‌కేవీటీ పాఠశాల తదితర ప్రాంగణాలలో బాలురు, బాలికల విభాగాల్లో 10 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించారు. బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్, యోగా, ఆర్చరీ క్రీడల్లో జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల నుంచి అర్హత సాధించిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఫిట్ టు ఫ్యాట్ జిమ్‌లో, ఆర్చరీ పోటీలు మోడల్ కాలనీ పార్క్‌లో, బ్యాడ్మింటన్ పోటీలు ఆర్ఎంసి ఇండోర్ హాల్‌లో, యోగా పోటీలు ఎస్‌కేవీటీ పాఠశాలలో నిర్వహించగా, మిగిలిన పోటీలు స్థానిక ఆర్ట్స్ కళాశాలలో జరిగాయి. పోటీలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వారి ప్రావీణ్యం ఆధారంగా తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్-2026 పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో తూర్పు గోదావరి జిల్లాకు క్రీడాకారులు మెరుగైన ప్రాతినిధ్యం వహించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని శాప్ డైరెక్టర్ పి. రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ పి. రవీందర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు, వాలీబాల్ సంఘం ప్రతినిధి పరిమి వాసు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ప్రసాద్, వ్యాయామ సంఘం అధ్యక్షుడు నాగరాజు, డి.ఎస్.డి.ఓ శేషగిరి, యోగా కోచ్ నాగేంద్ర, ఎనిమిది నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే గెలిచేదెవరు ?



దేశ రాజకీయాల్లో తాజాగా పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. రెండేళ్ల క్రితం వరుసగా మూడోసారి లోక్ సభ ఎన్నికల్లో నెగ్గి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నరేంద్ర మోడీ.. ప్రస్తుతం పెను సవాళ్లు ఎదుర్కొంటున్నారు. నీట్ అక్రమాల నేపథ్యంలో విద్యార్థులు మొదలుపెట్టిన ఉద్యమాలు ఇప్పుడు ఏకంగా ఒక్కో రాష్ట్రానికీ విస్తరిస్తున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీని తక్కువ అంచనా వేసిన కేంద్రానికి.. ఆ తర్వాత వారితోనే చర్చలు జరపాల్సిన పరిస్థితి ఎదురైంది. ఢిల్లీ నిరసనల తర్వాత జార్ఖండ్, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విద్యార్థులు, హర్యానాలో రైతులు రోడ్డెక్కుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే ప్రజలు ఎవరికి ఓటేస్తారన్న దానిపై పోల్ ట్రాకం సంస్థ సర్వే ( నిర్వహించింది. ఇందులో ఇప్పటికిప్పుడు దేశంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహిస్తే అధికార ఎన్డీయే కూటమికి కేవలం 240 స్థానాలు మాత్రమే దక్కనున్నట్లు తేలిపోయింది. అలాగే విపక్ష ఇండియా కూటమికి 280 సీట్లు లభిస్తాయని పోల్ ట్రాకర్ అంచనా వేసింది. ఇతరులకు 23 సీట్లు దక్కవచ్చని తెలిపింది. ఎన్డీయేకు ప్రస్తుతం లోక్ సభలో 293 సీట్లు ఉండగా, ఇండియా కూటమికి 234 సీట్లు ఉన్నాయి. ఇతరులకు 16 సీట్లు ఉన్నాయి. అలాగే జూలై 3 నుంచి ఆగస్టు 7 వరకూ తమ మూడ్ ఆఫ్ ఇండియా సర్వే 2026 నిర్వహించినట్లు పోల్ ట్రాకర్ సంస్థ తెలిపింది. తమ సర్వేలో ఈసారి ఎన్డీయే కూటమికి 40 శాతం ఓటర్లు మాత్రమే మద్దతుగా నిలుస్తున్నట్లు తెలిపింది. అలాగే ఇండియా కూటమికి 44 శాతం ఓటర్లు మద్దతుగా నిలవబోతున్నట్లు తేల్చింది. ఇతరులకు మరో 16 శాతం ఓటర్లు మద్దతిస్తున్నట్లు వెల్లడించింది. దేశవ్యాప్తంగా ర్యాండమ్‌లో 4 లక్షల 35 వేల 451 మందిపై ఈ సర్వే నిర్వహించినట్లు పోల్ ట్రాకర్ తెలిపింది. దీన్ని బట్టి ప్రజల నాడిలో మార్పు వస్తున్నట్లు అర్థమవుతోంది. అలాగే పోల్ ట్రాకర్ సర్వేలో యువతలో అత్యంత ఆదరణ కలిగిన నాయకుడిగా రాహుల్ గాంధీ 58 శాతం ఓట్లు సాధించారు. నరేంద్ర మోడీకి కేవలం 36 శాతం ఓట్లు దక్కాయి. అలాగే విపక్ష నేతగా రాహుల్ గాంధీ పనితీరు ఎలా ఉందని అడిగితే 61 శాతం బాగుందని, 39 శాతం బాగోలేదని చెప్పారు. వీటితో పాటు కొత్తగా పుట్టుకొచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ యువత వాణిగా మారిందా అని అడిగితే అవునని 59 శాతం మంది, కాదని 32 శాతం మంది, చెప్పలేమని 9 శాతం మంది చెప్పారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.